ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 23, ఏప్రిల్ 2023 16 పేజీలు


## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



వివరాలు లోపలి పేజీల్లో...





## గ్రీన్ భద్రాద్రి కల్పవృక్షం ప్రారంభించిన ఏఎస్పీ పారితోష్ పంకజ్

16లో...

# నిర్లక్ష్యపు నీడలో.. పల్లె ప్రకృతి వనాలు



### భద్రాద్రిలో బృహత్ పల్లె ప్రకృతి వనం ఉందా?

- ముంపు పేరుతో ప్రభుత్వ ఆశయానికి తూట్లు
- రాష్ట్రమంతా ఒక తీరు .. భద్రాద్రి పంచాయతీది ఒక తీరు?
- నాసిరకపు పనులతో లక్షలాది రూపాయలు ప్రజా ధనం దుర్వినియోగం ..
- వందలాది మంది సిబ్బంది ఉన్నా పట్టించుకునే వారే కరువు ..
- బాధ్యత గల అధికారి .. నిర్లక్ష్యపు వైఖరి
- ప్రతి సంవత్సరం వరద ముంపునకు గురయ్యే ప్రదేశంలో బీ.పీ.పీ.వీ ఏర్పాటు చేయడంపై ఆంతర్యం ఏమిటి?

భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు సంకల్పంతో ప్రతి గ్రామం పచ్చదనంతో ఉండాలని, రాష్ట్ర వ్యాప్తంగా 19,472 పల్లెప్రకృతి వనాలను రూ.116 కోట్ల వ్యయంతో నిర్మించారు. పల్లెల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో గ్రామగ్రామాన పల్లెప్రకృతి వనాలు ఏర్పడ్డాయి. ఈ ప్రకృతి వనాల్లో రంగురంగుల పూలమొక్కలు, నీడ నిచ్చే చెట్లు, కూరగాయల మొక్కలు, పండ్ల మొక్కలు, వంటి వాటితో నిండి ఉండాలని వృద్ధులకు, మహిళలకు, వాకర్స్‌కు అనుకూలంగా ఉండే విధంగా వనాల మధ్యలో రోడ్లు ఏర్పాటు చేయాలని, మంచినీటి వసతి ఏర్పాటు చేయాలని సూచించారు. సాయంత్రం సమయంలో గ్రామాలలో పార్కుల వలే ప్రజలకు ఉ వ యె ా గ వ డా ల ని అదేవిధంగా

2లో..

# మహిళలకు ఆర్థిక.. భరోసా

### 'మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్'



- ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైన పథకం
- ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పోస్టల్ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు

ఖమ్మం, ప్రభాతవార్త

మహిళల్లో ఎక్కువగా చిన్న, మధ్యతరగతి, నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలు ఉంటారు. వీరి ఆలోచన విధానం ఎలా ఉంటుంది అంటే సంపాదించిన రూపాయిలో పిల్లల భవిష్యత్తుకోసం కొంత మొత్తాన్ని పొదుపు చేయాలని ఆలోచిస్తూ ఉంటారు. వారి ఆలోచన వారి పిల్లల భవిష్యత్తు కోసం మాత్రమే అందుకే మహిళలు ఎక్కువగా చిట్టీలు కట్టడం వంటివి పల్లె ప్రాంతాల్లో ఎక్కువగా చూస్తూ ఉంటాం. కానీ వీరికి ప్రభుత్వం అందించే పథకాల గురించి సరైన అవగాహన లేకపోవడంతో వాటిని

2లో..



16లో...

## అగ్నికి ఆహుతైన మొక్కజొన్న..

### 30 ఎకరాల్లో మొక్కజొన్న పంట నాశనం

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



16లో...

# నిర్లక్ష్యపు నీడలో ప్రకృతి వనాలు

(మొదటి పేజీ తరువాయి..)

ఆహ్లాదకరమైన పచ్చని వాతావరణంలో ఉండేవిధంగా తీర్చిదిద్దేటట్లు అవసరమైన నిధులను కేటాయిస్తూ పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామపంచాయతీలకు అప్పజెప్పడం జరిగింది. ఇందులో భాగంగా భద్రాచలం గ్రామపంచాయతీలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో, పశువుల ఆసుపత్రి ఆవరణలో లక్షలాది రూపాయల వ్యయంతో రెండు పల్లె ప్రకృతి వనాలు నిర్మించడ జరిగింది. పశువుల ఆసుపత్రి ఆవరణలో రూ.17 లక్షల వ్యయంతో నిర్మించిన పల్లె ప్రకృతి వనాన్ని జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జూలై 02వ తేదీ, 2021లో ప్రారంభించారు. అప్పటి నుండి ఈ పల్లె ప్రకృతి వనాలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతుంది. భద్రాచలం పట్టణానికి నడిబొడ్డులో ఉన్న ఈ రెండు ప్రకృతి వనాలు కాలక్రమేణా ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. లక్షలాది రూపాయలతో ప్రకృతి వనాలు నిర్మించి కేవలం అధికారుల నిర్లక్ష్యపు దోరణి వల్ల ఎప్పటికప్పుడు గార్డెన్ పనులు నిర్వహించడకోవడం వల్ల పిచ్చిమొక్కలు పెరిగి విషసర్పాలకు, క్రిమి కీటకాలకు నిలయంగా మారాయి. అంతేకాక ఇటువంటి ప్రకృతి వనాలు గురించి పట్టణ ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం కావడం చేత నేటికి వేలాది మందికి ప్రకృతి వనాలు ఉన్నాయనే సమాచారం తెలియదంటే అతిశయోక్తి కాదు.

**-భద్రాద్రిలో బృహత్ పల్లె ప్రకృతి వనం ఉందా ..?**

భద్రాచలం పట్టణానికి శివారు ప్రాంతమైన కూనవరం రోడ్డులో 6.01 ఎకరాలలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.13,76,674లతో 16.10.2021న నిర్మించిన బృహత్ పల్లె ప్రకృతి వనం సంవత్సరం కాక ముందే శిథిలావస్థకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బృహత్ పల్లె ప్రకృతి వనాలు రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల పచ్చదనంతో ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందిస్తున్నాయి. కానీ రాష్ట్రంలో ఏ ఒక్క చోట లేని విధంగా భద్రాచలంలో బృహత్ పల్లె ప్రకృతి వనం గొడ్లకు



నిలయంగా మారింది. ప్రభుత్వ ఆశయాలను తుంగలో తొక్కుతూ కేసిఆర్ మానసపుత్రికగా భావించే పల్లె ప్రకృతి వనాలను గాలికి వదిలేసిన పంచాయతీ సిబ్బంది తీరుపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. ఈ ప్రకృతి వనానికి నామమాత్రపు ఆర్చీతో కూడిన గేటును ఏర్పాటు చేసి ఒక శిలాఫలకాన్ని నిర్మించి ఎటువంటి పెన్షింగ్ లేకుండా శిథిలావస్థకు చేరుకుంది. ఇటీవల సంబవించిన వరద ముంపుకు ఈ ప్రకృతి వనం గురైందనే సాకుతో పంచాయతీ సిబ్బంది పూర్తిగా గాలికి వదిలేసినట్లు తెలుస్తుంది. వరదల్లో సుమారు సగం మొక్కలకు పైగా చనిపోగా మిగిలిన మొక్కలు గొడ్ల తాకిడికి శిథిలమవుతున్నాయి. ఇట్టి వనంలో ఎటువంటి రోడ్లు కానీ, బెంచీలు కానీ ఏర్పాటు చేసిన ఆనవాళ్ళు కనిపించడం లేదు. పిచ్చి మొక్కలతో శిథిలావస్థలో ఉన్న ఈ బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని జిల్లా స్థాయి నుండి పంచాయతీ సిబ్బంది వరకు వరదల అనంతరం పరిశీలించిన దాఖలాలు లేవని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. వేసవికాలంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉక్కపోతతో తీవ్ర అస్వస్థతకు గురువుతన్న ప్రజలు సాయంత్రం సమయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పటు చేసిన ప్రకృతి వనాలలో సేద తీర్చుకోవడానికి వెళ్ళిన ప్రజలకు ఈ ప్రకృతి వనాల నిర్వహణ చూసి తీర్వ నిరాశతో



వెనుతిరిగుతున్నారు. నేటికి పంచాయతీ నిధులు ప్రకృతి వనాలు నిర్వహణకు కేటాయిస్తున్నట్లుగా చూపిస్తున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

**-బాధ్యత కల అధికారి .. నిర్లక్ష్యపు వైఖరి ..**

భద్రాచలం గ్రామపంచాయతీలో వందలాది మంది అవుట్‌సోర్సింగ్, పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నా ఇటు పారిశుద్ధ్య పనుల్లో కానీ, అటు ప్రకృతి వనాల నిర్వహణలో కానీ తీవ్ర నిర్లక్ష్య వైఖరి కనిపిస్తుంది. సిబ్బందితో విధులు నిర్వహించాల్సిన బాధ్యతాయుతమైన కార్యదర్శినే ఇటు ప్రజలకు కానీ, అటు పారిశుద్ధ్య కార్మికులకు కానీ అందుబాటులో ఉండరనే విమర్శలు వినిపిస్తున్నాయి. బాధ్యత గల అధికారి బాధ్యతల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన కింది స్థాయి సిబ్బంది విధుల నిర్వహణలో గాడి తప్పిరని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పల్లె ప్రకృతి వనాలలో కానీ, బృహత్ పల్లె ప్రకృతి వనంలో కానీ, సిబ్బందితో పనులు చేయించాల్సిన అధికారి ఏనాడూ పట్టించుకోకకపోవడంతో శిథిలావస్థకు చేరుకుని ప్రజలకు ఆహ్లాదకరాన్ని అందించాల్సిన ప్రకృతి వనాలు విషసర్పాలు, పశువులు, క్రిమి కీటకాలకు నిలయంగా మారాయని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రకృతి వనాల నిర్మాణ పనులు అవినీతిమయం కావడంతో ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు పూర్తి కాకముందే శిథిలావస్థకు చేరుకున్నాయి. చివరకు మంత్రుల చేతులమీదుగా ప్రారంభించబడిన శిలాఫలకం సైతం గుర్తు పట్టలేని పరిస్థితికి దిగజారిందంటే పనులు ఎంత నాణ్యతతో చేపట్టారో అర్థం చేసుకోవచ్చు. నిర్మాణ దశలో గుత్తేదారుడితో అధికారులు కుమ్మక్కై నాసిరకం పనులు నిర్వహించారనే ఆరోపణలు వినిపించారు. ఇటువంటి నిర్లక్ష్యపు దోరణి చూపుతున్న అధికారిపై చర్యలు తీసుకుని ప్రజలకు ప్రకృతి వనాలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రత్యేక అ్ధికారిని ప్రజలు కోరుతున్నారు.

**-ముంపుకు గురయ్యే ప్రదేశంలో బృహత్ పల్లె ప్రకృతి వనం నిర్మించడం వెనక ఆంతర్యమేమిటి ..?**

భద్రాచలం నుండి కూనవరం రోడ్డు శ్రీసరస్వతి శిశుమందిర్ సమీపంలో లక్షలాది రూపాయలతో నిర్మించిన బృహత్ పల్లె ప్రకృతి వనం గోదావరి వరదల ముంపుకు గురవుతుందని అధికారులకు తెలియదా ...? తెలిసి కూడా అక్కడ నిర్మించడంలో ఆంతర్యం ఏమిటి. ..?కాంట్రాక్టర్‌ల జేబులు నింపడానికా .. అధికారులకు కమీషన్‌ల కక్కుర్తికా ఏ కారణంగా గోదావరి వరదల ముంపుకు గురవుతుందని తెలిసి కూడా నిర్మించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యతలపై కఠిన తీసుకుని ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా కాపాడాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. నేడు ముంపుకు గురైందని వంకతో నిర్వహణ గాలికి వదిలేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాల చుట్టూ పక్కా పెన్షింగ్‌లు కానీ, ప్రహారీని కానీ నిర్మించడానికి కేటాయించిన నిధులు, అట్టి దిశగా ఏర్పాటు చేయకుండానే నిధులు ఏమైపోయాయని ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

**-పల్లె ప్రకృతి వనాల నిర్వహణపై స్థానిక పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లును ప్రభాతవార్త వివరణ కోరగా ..**

పల్లె ప్రకృతి వనాలలో పంచాయతీ తరుపున ఒక్కొక్కరిని సిబ్బందిని నియమించడం జరిగిందని వారి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు, పార్కుల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కూనవరం రోడ్డులో ఉన్న బృహత్ ప్రకృతి వనం వరదలకు ముంపు కావడంతో దీనిపై దృష్టి కేంద్రీకరించడం లేదని, అది ఏనాటికైనా వరదల్లో మునిగిపోయేది కాబట్టి పట్టించుకోవడం లేదని తెలిపారు.

# మహిళలకు ఆర్థిక భరోసా

(మొదటి పేజీ తరువాయి..)

ఉపయోగించుకోవడంలో గ్రామీణ ప్రాంత మహిళలు వెనుకబాటలో ఉంటారు. అలాంటివారి కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో మహిళల కోసం ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టింది. చిన్నమొత్తాల పొదుపు పథకంలో మహిళలకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఆలోచనతో కేంద్రం 'మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్' తీసుకొ చ్చింది. ఈనెల 1న ప్రారంభమైన ఈపథకాన్ని ప్రజల్లోకి తీసు ె ళ్లడానికి పోస్టల్ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు.

**ప్రతి మూడునెలలకోసారి వడ్డీ కలుపుతారు..**

పోస్టాఫీసులు, ప్రధాన తపాల కార్యాలయాలు, సబ్ పోస్టాఫీసులు, బ్రాంచ్ పోస్టాఫీసులు వీటన్నింటిలో మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ ఖాతా తెరవచ్చు. 18ఏళ్లు నిండినవారైతే తమ పేరుతో, బాలికలకు సంరక్షకులు ఖాతా తీయొచ్చు. కనిష్టంగా రూ.వెయ్యితో ప్రారంభించి రూ.2లక్షల వరకు జమ చేయొచ్చు. రెండేళ్ల కాలపరిమితి తర్వాత 7.5శాతం వడ్డీతో కలిపి నగదు అందిస్తారు. ప్రతి మూడునెలలోకోసారి వడ్డీ కలుపుతారు. అంటే మహిళ ఈ పథకంలో రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చేసినట్లయితే సంవత్సరానికి రూ.15వేలు వరకు వడ్డీ లభిస్తుంది. బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలతో పోలిస్తే ఈమహిళా సమ్మాన్ సేవింగ్ పథఖం వడ్డీ రేటు ఎక్కువగా ఉండటం విశేషం.

**నగదు విత్ డ్రా..**

ఖాతా ప్రారంభించిన సంవత్సరం తర్వాత 40శాతం వరకు నగదు ఉపసంహరణ చేసుకునే సౌకర్యం ఉంది. ఖాతాదారు మరణించినప్పుడు లేదా ఇతర వ్యాధులతో బాధపడుతుంటే ఖాతా మూసివేసుకునే వెసులుబాటు కల్పించారు. దీనికి 7.5శాతం వడ్డీతో నగదు చెల్లిస్తారు. ఖాతా తెరిచిన నాటి నుంచి ఆరునెలల తర్వాత ఏ రోజైనా రద్దు చేసుకోవచ్చు. అప్పటివరకు ఖాతాలో జమచేసిన నగదుకు చెల్లించే వడ్డీరేటులో 2శాతం తక్కువగా లెక్కించి ఇస్తారు.

**రెండేళ్లపాటే అమలులో పథకం..**

ఈపథకం రెండేళ్లపాటు అంటే 2025మార్చి వరకు అందుబా టులో ఉంటుంది. ఈలోగా పథకంలో చేరి మహిళలు లబ్ధి పొంద వచ్చు. దేశంలోని మహిళలు, బాలికలు ఈ పథకంలో చేరి రెండు రూ.లక్షల వరకు డిపాజిట్ చేసి దానిపై ఎక్కువ వడ్డీ పొందవచ్చు.

**ఈ ఖాతాను ఎవరు తెరవొచ్చు..?**

మహిళా సమ్మాన్ సేవింగ్స్ ఖాతాను మహిళలు స్వయంగాగానీ, మైనర్ బాలిక తరపున సంరక్షురాలిగా ఖాతాను తెరవచ్చు. ఒకరిపేరున ఒక ఖాతా మాత్రమే తెరవబడుతుంది.

**అవగాహన కల్పిస్తున్నాం..**

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై అవగాహన కల్పిస్తున్నామని పోస్టల్ అధికా రులు చెబుతున్నారు. మహిళలు, బాలికలు ఆర్థికంగా ఎదగడానికి తీసుకొచ్చిన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పోలవరం ముంపు ప్రమాదంపై అఖిలపక్ష సమావేశం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

గోదావరికి ఇరుపక్కల మూలవాసులను అంతులేని అంధకార కుహరంలోకి తోసివేసి పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాలలో భూ హక్కుల పరిరక్షణ ఉద్యమకారుల సమాఖ్య ప్రతినిధులు శుక్రవారం, శనివారం విస్తృతంగా పర్యటించారు. పోలవరం మండలం, కూనవరం మండలం, బూర్గంపహాడ్, వరరా మచంద్రాపురం మండలాలో ఆదివాసులను కలిసి పోలవరం ప్రాజెక్టు ఎత్తు పెంచడం వల్ల ముంచు కోస్తున్న వరద ముంపు ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. మొత్తం 280 ఆదివాసీ గూడాలలో రెండున్నర లక్షల మంది నిలువనీడ లేక కన్నతల్లి వంటి అడవికి దూరమౌతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు నిమ్మకు నీరెత్తినట్లు నిర్లప్తం గా మౌనం దాలుస్తున్నాయని ప్రజలు గొల్లుమన్నారని, ప్రజల నుంచి నిరసన ఎదురౌతున్నా, వారి ఆర్తనాదాలు వినిపించుకోకుండా కనీసం పునరావాస పథకం(రిసెటిల్‌మెంట్ అండ్ రిహాబిలిటెషన్) గురించి కూడా అధికారులు ఆలోచించడం లేదని ఆదివాసులు వాపోయారని పేర్కొన్నారు. పోలవరం ఎత్తు ఇంకా పెంచకముందే భద్రాచలంలోని అనేక పల్లపు ప్రాంతాలతో పాటు పర్ణశాల, ఆంజనేయస్వామి దేవాలయం, నవగ్రహాల ఆలయం, కళ్యాణకట్ట వర్షాకాలం వరదలకు మునిగిపోయినా, ఆయోధ్య రామాలయం గురించి ఆలోచిస్తున్నామని ప్రకటించుకునే కేంద్ర ప్రభుత్వం కనీసం మాట మాత్రంగానైనా స్పందించలేదని ఎటపాక గ్రామప్రజలు ఫిర్యాదు చేశారని, కాళేశ్వరం ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతాల్లో కనీసం పత్రీక విలేకరులను రానివ్వడం లేదని రక్షణ సంస్థలకన్నా వాటిని గోప్యంగా ఉంచడం వెనక మర్మం ఏమిటని మీడియా ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారని, భద్రాద్రిని, భద్రాచలం శ్రీరామచంద్రుడు, అడవి గూడాలను, కొండలను, కొండరెడ్లను, కోయలను ముంచి కాంట్రాక్టర్లకు దోచిపెట్టే పథకాలను రాజకీయ పార్టీలు సమర్ధించడం క్షమించరాని నేరమని, పోలవరంలోని ప్రజలు నిరసన తెలిపారు. సమాఖ్య నిజనిర్ధారణ సంఘం సభ్యులు సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది పి.నిరూప్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, తెలంగాణ సోషల్ మీడియా ఫోరం అధ్యక్షులు కరుణాకర్ దేశాయి, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, విద్యార్ధి నేతలు రాజేంద్రప్రసాద్, బండి కిరణ్‌కుమార్ తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్ట్ మునకవల్ల తలెత్తుతున్న సమస్యలను చర్చించడానికి ఆదివారం ఉదయం భద్రాచలం కూనవరం రోడ్ వీరభద్ర ఫంక్షన్ హాల్‌లో అన్ని పార్టీలు, పౌర సంస్థలతో నిర్వహించే రౌండ్ టెబుల్ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలిసిందిగా ప్రజలకు భూహక్కుల పరిరక్షణ సమాఖ్య పిలుపునిచ్చింది. పోలవరంపై సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెలలో ఇది రెండవ రౌండ్ టెబుల్ సమావేశం.

# కుటుంబ కలహాలతో వృద్ధ దంపతుల ఆత్మహత్య

**- మడుపల్లిలో**

**విషాదం-నివాలులర్పించిన 'లింగాల'**

మధిర,ఏప్రిల్22ప్రభాతవార్త

కుటుంబంలో నెలకొన్న చిన్న మనస్పర్ధలతో న్యూనతకు గురైన వృద్దదంపతులు శీతలపానియంలో పురుగుమందు కలుపుకుని తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మడుపల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు పుచ్చకాయల చిననర్సింహయ్య(85) ఆయన భార్య పుచ్చకాయల గౌరమ్మ(75)లు మడుపల్లి గ్రామంలోనే స్వగృహంలో నివసిస్తుంటారు. మొండిపట్టుదల కలిగి వయసు రీత్యాకూడా చాదాస్తం కలిగిన చిననర్సింహయ్యే కొడుకు పుచ్చకాయల వెంకటనారాయణ,కోడలు తో చిన్న సమస్య విషయంలో మనస్పర్ధకు గురయ్యాడు.



అయినప్పటికీ కొడుకు,కోడలంటే అమితప్రేమేమాభిమానం కలిగిన మృతులు సంఘటనకు ముందు వరకు మంచిగానే మాట్లాడుకున్నారని సమాచారం. అయితే శుక్రవారం రాత్రి సమయంలో అందరు నిద్రిస్తున్న సమయంలో ఆత్మహత్యయత్నానికి పాల్పడడం, ఆలస్యంగా గుర్తించి వీరిని హుటాహుటీన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించే క్రమంలో ముందు గౌరమ్మ, ఆతరువాత కొన్ని గంటల వ్యవధిలో నర్సింహయ్యలు తుదిశ్వాసలు విడిచారు. కుటుంబం ఆర్ధికంగా కాని ఇతర కారణాలతో కాని ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రామంలో గౌరవంగా జీవిస్తున్న ఈకుటుంబంలో వృద్దదంపతులు ఆత్మహత్యకు పాల్పడడం తో విషాధఛాయలు నెలకొన్నాయి. వీరి భౌతికకాయాలను చూసేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు స్వయంగా వచ్చి నివాళులర్పించారు. కాగా ఈసంఘటనపై మృతుల కుమారుడు వెంకటనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు మధిర పట్టణ ఎస్ఐ సోమసతీష్‌కుమార్ తెలిపారు. మృతదేహాలకు మధిర సిహెచ్‌సిలో పోస్ట్‌మార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు.

## ఇల్లెందు సీఐగా కరుణాకర్ బాధ్యతలు స్వీకరణ


ఇల్లెందు, ప్రభాతవార్త :



ఇల్లెందు పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో (సీఐ)గా కరుణాకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇప్పటి వరకు ఇదే సబ్ డివిజన్‌లోని గుండాల సీఐగా పనిచేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో ఇల్లెందు సీఐగా బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేసిన బానోత్ రాజు డీజీపీ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. సీఐగా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పట్ల ప్రజలు సహకరించాలి అన్నారు.

## తల్లాడ ఏపిఓకు పితృవియోగం

తల్లాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



తల్లాడ ఉపాధి హామీ పథకం ఏపిఓ కోటయ్యకు పితృవియోగం కలిగింది. కోటయ్య తండ్రి చట్టు వీరయ్య (70) శనివారం సాయంత్రం గుండెపోటుతో నేలకొండపల్లి మండలం తూచేపల్లి గ్రామంలో మృతిచెందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చరవాణి ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపిపి దొడ్డా శ్రీను, జట్పీటిసి దిరిశాల ప్రమీల, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, తల్లాడ ఈఓ సువర్ణ ఉమ, ఈసీ షేక్ నజీర్ తదితరులు కోటయ్య కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు.

## డేవిడ్ విల్సన్ మృతికి కళాకారుల సంతాపం




దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రముఖ కళాకారుడు డేవిడ్ విల్సన్ (ప్రధానోపాధ్యాయుడు) అకాల మృతి చెందడంతో దుమ్ముగూడెం మండలంలోని పలువురు కళాకారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య జిల్లా కార్యదర్శి, యువకళా నాట్యమండలి వ్యవస్థాపకుడు కొమరం దామోదర్‌రావు ఆధ్వర్యంలో డేవిడ్‌విల్సన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దామోదర్‌రావు మాట్లాడుతూ .. పర్ణశాల సీతానగరం గ్రామాలలో 1980 నుండి 2005వ సంవత్సరంలో నాటకరంగ కళాకారులను ఉగ్రూతలూగించిన ఘనత డేవిడ్‌విల్సన్‌దేనని కొనియాడారు. నాటక ప్రదర్శనలో పాటలకు బానీయులు, సంగీతాన్ని అందించడం విల్సన్ యొక్క ప్రత్యేకత అని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ముక్కెర రాంబాబు, ఆర్.రాంబాబు, జగ్గడి ప్రభాకర్, తెల్లం హరికృష్ణ, పోసంగి కిరణ్, పీ.రాంబాబు, బత్తుల బానుప్రకాష్, తదితర కళాకారులు పాల్గొన్నారు.

## 24న ఖమ్మంలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయండి

**పిసిసి ఉపాధ్యక్షులు, మాజి మంత్రి సంభాని**

సత్తుపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన పేపర్ లీకేజీలతో విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటలాడుకుంటున్నాయని పేపర్ లీకేజీకి సంబంధించిన నింధుతులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనెల 24న కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని విద్యార్థులు, నిరుద్యోగులు,మేథావులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజి మంత్రి సంభాని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం సత్తుపల్లి నియోజకర్గం కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిసిసి ఉపాధ్యక్షులు, మాజి మంత్రి సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ 24న నిర్వహించే ఈ నిరసన ర్యాలీ ఖమ్మం పట్టణం, ఇల్లందు క్రాస్ రోడ్డు దగ్గరి నుంచి పాత బస్టాండ్ సెంటర్ వరకు పాద యాత్ర చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఎంతో కష్టపడి చదివి పరీక్షలకు సిద్దమైన విద్యార్థుల శ్రమను, నిరుద్యోగుల శ్రమను పేపర్ లీకేజీల పేరుతో ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఉద్యోగం రాని వారికి నిరుద్యోగ భృతి నెలకు రూ. 3 వేలు ఇస్తామని ప్రకటించి ఆచరణలో పెట్టిన దాఖలాల్లేవన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పి నేటికి 9 ఏళ్లు కావొస్తున్నా ఇప్పటికి రెగ్యులర్ చేయకపోవడం దారుణమన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ఈనెల 24న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోజరిగే నిరసన ర్యాలీలో విద్యార్థులు, నిరుద్యోగులు, కాంగ్రెస్ కార్యదకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిసిసి ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, పట్టణ కాంగ్రెస్ అ ధ్యక్షులు కొర్రపాటి సాల్మన్ రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ల అప్పారావు, ఎస్టీ సెల్ అద్యక్షులు అలావత్ వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు రాయల కోటేశ్వరరావు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, శివ బాబూరావు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### వైన్ షాప్‌ని సీజ్ చేసిన ఎక్సైజ్ అధికారులు



తిరుమలాయపాలెం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :

తిరుమలాయపాలెం మండల పరిధిలోని తెలంగాణ ప్రభుత్వం జనాభా ప్రాతిపధికన నూతన ఎక్సైజ్ పాలసీ ప్రకారం రిజర్వేషన్ ప్రతినిధి డ్రా తీయగా మండలానికి సుమారు 5షాపులను మంజరు చేయగా ప్రైవేట్ వ్యాపారస్తులు మద్యం షాపులను అధిక ధరలకు కొనుగోలు చేసి సిండికేట్‌గా ఏర్పడి 5 షాపులుగాను 3కౌంటర్లలో మద్యాన్ని విక్రయిస్తూ రూ. కోట్లు గడిస్తున్నారు. ఇదంతా ఎక్సైజ్ అధికారులకి తెలిసిన నామమాత్రపు దాడులు చేసి వదిలేస్తున్నారు. ఎంతో పవిత్రమైన గుడికి, బడికి మద్యం విక్రయాలు చేయొద్దని సుప్రీంకోర్టు నియమ నిబంధనలు ఉన్న ఎక్సైంజ్ అధికారులు నిర్లక్ష్యంతో యాధవిధిగా కొనసాగుతున్నాయి. దీనిని అరికట్టాలని జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్‌కి స్దానిక ప్రజలు తెలియజేసిన యధావిధిగా బెల్ట్ షాపులు విక్రయిస్తూ రూ. లక్షలను దండుకుంటున్నారు. ఈ విషయాన్ని స్దానిక ప్రజాప్రతనిధులు సర్వసభ్య సమావేశంలో తెలియజేసిన ఎక్సైంజ్ అధికారులు తీరును ప్రశ్నించడంలో...? ప్రజా ప్రతినిధులు విఫలమైయ్యారు. ఇప్పటికైనా ఒకే జిల్లా ఉన్నత అధికారులు స్పందించి జనాభా ప్రాతిపధికన మద్యం షాపులను గ్రామాల్లో ఏర్పాటు చేయాలని ప్రజలు ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

### పీడీ యాక్టు కేసు నమోదు


మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 22:



మణుగూరు పోలీసు స్టేషన్‌లో ఓ వ్యక్తిపై పీడీ యాక్టు కేసు నమోదు చేసి జైలుకి తరలించినట్లు మణుగూరు సీఐ ముత్యం రమేష్ శనివారం తెలిపారు. మణుగూరు మండలం రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన ఆలెం నరేంద్ర ఆలియాస్ ఆలెం కోటి అనే వ్యక్తి ప్రభుత్వ భూముల విషయంలో జోక్యం చేసుకుంటూ భూ తగాదాలకు పాల్పడుతూ బీటీపీఎస్ రైల్వే నిర్వాసితులకు కేటాయించిన భూముల్లో పిల్లర్లు వాటిని ధ్వంసం చేయడంతోపాటు ప్రభుత్వం బీటీపీఎస్ రైల్వే లైన్ బాధితులకు కేటాయించిన భూమిని అడ్డగిస్తూ, ప్రైవేట్ వ్యక్తుల భూముల్లోకి అక్రమంగా ప్రవేశిస్తూ వారిని భయబ్రాంతులకు గురిచేస్తున్నారు. దీంతో అతనిపై మణుగూరు పోలీసు స్టేషన్‌లో పలు కేసులు నమోదు అయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు అతనిపై పీడీ యాక్టు కేసు నమోదు చేసి శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని చర్లపల్లి జైలుకు తరలించి జైలర్ ఎదుట అతనికి ఉత్తర్వులు అందజేసినట్లు మణుగూరు సీఐ ముత్యం రమేష్ తెలిపారు. ఎవరైనా సరే సామాన్య ప్రజానీకాన్ని ఈ విధంగా ఇబ్బంది పెట్టినా, ఇలా ప్రవర్తించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

### విద్యార్ధి లాలు మృతదేహం లభ్యం

నేలకొండపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



గువ్వలగూడెం గ్రామ సమీపంలోని మూసి వేయబడిన గ్రానైట్ క్వారీలోని నీళ్ళ గుంత నందు శనివారం విద్యారి ఎస్‌కే.లాలు (13) మృతదేహం లభ్యమైంది. ఈ నెల 20వ తేదీన ముదిగొండ మండలంలోని గోకినేపల్లి గ్రామంకు చెందిన ఎస్‌కే.లాలు అనే విద్యార్దితో పాటు మరొక ముగ్గురు విద్యార్దులు మూసివేయబడిన గ్రానైట్ క్వారీలోని నీళ్ళలో గుంతలో ఈతకు వెళ్ళారు. కాగా, ఈతకు వెళ్ళిన వారిలో ముగ్గురు విద్యార్దుల బయటకు రాగా, ఎస్‌కే.లాలు అనే విద్యార్ది నీళ్ళల్లో గల్లంతైన విషయం విధితమే. కాగా, గత రెండు రోజులుగా గ్రానైట్ క్వారీ గుంతలోని నీళ్ళను గ్రామస్తులు ట్రాక్టర్‌లతో బయటకు పంపింగ్ చేయగా విద్యార్ది ఎస్‌కే.లాలు మృతదేహం బయటపడింది. విద్యార్ది లాలు మృతదేహం చూసి తల్లిదండ్రులు, బంధువులు కన్నీళ్ళతో బోరున విలపించారు.




# తెలంగాణ రాష్ట్రం మత సామరస్యానికి పెట్టింది పేరు

**-రంజాన్ శుభాకాంక్షలు**

**తెలిపిన ప్రభుత్వ విప్,రేగా**

*మణుగూరు రూరల్,ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):* ముస్లీం సోదరులు పవిత్ర పర్వదినమైన ఈదుల్ ఫితర్ రంజాన్ పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల కఠోర ఉపవాస దీక్ష రోజులను నియమ నిష్టలతో ఆచరించి.. ఈ పవిత్ర పర్వదినం రంజాన్‌ను ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. సిఎస్‌పి ప్రాంతాలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు అత్యంత నియమనిష్టలతో నిర్వహించారు. ఈ నమాజ్‌లో ప్రభుత్వ విప్,పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే రేగాకాంతారావు పాల్గొని ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మతసామరస్యానికి రంజాన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం మత సామరస్యానికి పెట్టింది పేరనీ..కానీ కొంతమంది మత శక్తులు రెచ్చగొట్టి మనలో



ఉన్న స్నేహన్ని,సోదరభావాన్ని పెడదోవ పట్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారన్నారు. సోదరులు గమనించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందన్నారు. షాదీముబారక్, మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివాదంలో ఉన్న ఈ ఈద్గాను ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి పూర్తి స్థాయిలో స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈద్గా అభివృద్దికి రూ. 53లక్షలతో టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కోటి రూపాయల వ్యయంతో మణుగూరులో షాదీఖాన శంకుస్థాపన పనులు అతి త్వరలో జరగనుందన్నారు. అనంతరం ముస్లీం సోదరులు రంజాన్ పర్వదినం సందర్భంగా నిరుపేదలకు నగదు,నూతన వస్త్రలను పంపిణీ చేశారు. మిత్రులను ఇరుగు పొరుగు వారిని ఆహ్వానించి ప్రత్యేకంగా తయారు చేసిన సేమియాలను విందు భోజనాలతో ప్రేమ,ఆప్యాయతలను చాటుకున్నారు. అందరిని ప్రేమగా పలకరిస్తూ ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షాలు తెలుపుకున్నారు. నిరుపేదలకు దానాలు చేస్తూ తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం పెద్దలు ముస్తాఫా, ఎక్స్‌లెంట్ యూసఫ్ షరీఫ్,ఇస్మాయిల్. సిరాజ్, నూరుద్దీన్,రహీంపాషా, జామే మస్జీద్ కమీటి సభ్యులు ఎండి.మొయినుద్దీన్, ఇస్మాయిల్, జావిద్‌పాషా, ఖాసీం,హుస్సేన్,ఎస్‌కె. జావిద్‌తో పాటు జడ్పీటిసి పోశం నర్సింహారావు, కుర్రి నాగేశ్వరరావు, అడప అప్పారావు,రుద్ర వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు సాయం

*మణుగూరు రూరల్,ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):*



ఆపదలో ఉన్నవారు ఎక్కడ ఉన్న,ఎంత దూరంలో ఉన్న సరే ఆదుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందని నిరూపించారు.. మణుగూరుకు చెందిన ఫెర్టిలైజర్ వ్యాపారస్తులు పోశం సత్యనారాయణ గత రాత్రి మండల పరిధిలోని చిక్కుడు గుంట గ్రామానికి చెందిన మాటూరి సాంబయ్య స్వప్న దంపతుల పూరి గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు పూర్తిగా దగ్ధమైయింది. సర్వం కోల్పోయి నిరాశ్రయులై కట్టుబట్టలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాన్ని శనివారం మణుగూరు డీఎస్పి రాఘవేంద్రరావు చేతుల మీదుగా 10విలువ చేసే నిత్యావసర సరుకులు,రూ. 2వేలు నగదు అందజేసి మానవత్వం చాటుకున్నారు. మణుగూరు మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 50కేజీల బియ్యం,రూ. 3నగదు అందజేశారు.

## ఆరవరోజుకు చేరిన వీఓఏల సమ్మె

*అశ్వాపురం,ఏప్రిల్22,ప్రభాతవార్త.*



తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం వీఓఏలు చేస్తున్న సమ్మె శనివారం ఆరవరోజుకు చేరింది.సమ్మెలో పాల్గొన్న వీఓఏలకు వీరబ్రహ్మచారి కొబ్బరినీళ్ళు అందజేశారు.తెలంగాణ జనసమితి జిల్లా కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి,మండల అధ్యక్షులు సురకంటి ప్రభాకర్‌రెడ్డి సమ్మెకు మద్దతు తెలిపారు.దిశ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ,కార్యదర్శి కుసుమ,మాధవి వీఓఏల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు.సమ్మెలో సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సురకంటి అరుణ,వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు శ్రీలత,కార్యదర్శి రమాదేవి, కోశాధికారి సత్యవాణి, సుమలత, కవిత,గోవిందమ్మ,హైమావతి,డి కవిత, స్వప్న, కల్పన, జ్యోతి, ధనమ్మ, అనంతలక్ష్మి, కళావతి, సైదమ్మ, పద్మ, ధనలక్ష్మి, సుగుణ,, ముత్తయ్య, శ్రీనివాస్, నాగరాజు, సుజాత, భవాని, సమ్మక్క, సుహాసిని, కరుణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*

రంజాన్ పర్వదినం పురస్కరించుకొని శనివారం కరకగూడెం మండలంలోని ముస్లిం సోదరులు అత్యంత భక్తి,శ్రద్దలతో ప్రార్ధనలు చేశారు.అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ముస్లింలు చా ంద్రమానాన్ని అనుసరించే ఇస్లామియ క్యాలండ్ ప్రకారం తొమ్మిదోవ నెల రంజాన్ దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు.దానికి కారణం దివ్యఖురాన్ గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే,క్రమ శిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతలన కలయికే రంజాన్ మాసం.నెల రోజులు కఠోరమైన ఉపవాస దీక్షలు ముగించుకొని పండుగ జరుపుకుంటారు.పండుగ అనేది ఏ మతానికి సంభందించినదైనా సరే..దానివెనుక ఒక సందేశం దాగి వుంటుంది.పండుగ మానావాళికి హితాన్ని బోదిస్తుంది.ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానావాళికి అందిస్తుంది.

## భారజల కర్మాగార జీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ప్రిన్స్‌పాల్

*అశ్వాపురం,ఏప్రిల్22,ప్రభాతవార్త.*



అశ్వాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మించిన టాయ్‌లెట్స్ శిథిలావస్థకు చేరడంతో కళాశాల ప్రిన్స్‌పాల్ ఎన్ సత్యప్రకాష్ శనివారం భారజల కర్మాగార టీఎన్‌టీయూసీ నాయకులు కూరపాటి శ్రీనివాసరావు సహకారంతో జనరల్ మేనేజర్ ఠాలేను కలిసి కళాశాల పరిస్థితిని వివరించగా,స్పందించిన జీఎం టాయ్‌లెట్స్ మరమ్మతులు చేయిస్తామని హామీ ఇవ్వడంతో కళాశాల తరపున ప్రిన్స్‌పాల్ జీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

## మొండికుంటలో చలివేంద్రం ప్రారంభం

*అశ్వాపురం,ఏప్రిల్22,ప్రభాతవార్త.*



మొండికుంటలోని ప్రధాన కూడలిలో శనివారం సర్పంచ్ మర్రి మల్లారెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో వుంచుకొని ఇతర గ్రామాలనుండి వివిధ పనులకోసం మొండికుంటకు వచ్చేవారికి,ప్రయాణీకుల సౌకర్యార్థం పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార ్యక్రమంలో వార్డుసభ్యులు చలమల శివ,జావెద్, డాక్టర్‌బాబు, కృష్ణమాచారి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 22:* ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణంలోని సుందరయ్యనగర్ గ్రామానికి చెందిన వి.సందీప్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.18వేలు విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 25న బీఆర్ఎస్ సభకు మాజీ మంత్రి తుమ్మల

**-జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవానీశంకర్, జడ్పీటీసీ పోశం నర్సింహారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 22:* ఈ నెల 25న మణుగూరులో జరిగే పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు, ఈ సభకు మాజీ మంత్రి తుమ్మల హాజరు కానున్నారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవానీశంకర్, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావులు శనివారం తెలిపారు. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆహ్వానం మేరకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిర్భావ సభకు హాజరు కానున్నారు. పినపాక ఏజెన్సీ అంటే మాజీ మంత్రి తుమ్మలకు అమితమైన ప్రేమ అని తన హయాంలో ఎన్నో నిధులు వెచ్చించి అభివృద్ది కార్యక్రమాలతోపాటు అనేక వసతుల కల్పనకు కృషి చేశారని అన్నారు. పినపాక ఏజెన్సీ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఎనలేని అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ఆయన చేస్తున్న పనిని అభిమానించే వ్యక్తి మాజీ మంత్రి తుమ్మల అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే రేగా కాంతారావును గెలిపించి ఆశీర్వదించమని కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు పిలుపు ఇచ్చి భవిష్యత్తులో ఈ నియోజకవర్గం ఇంకా అభివృద్ధి పథంలో ఉండే విధంగా తోడ్పాటును ఇవ్వాలని దిశా నిర్దేశం చేసేందుకు ఈ సభలో మాజీ మంత్రి తుమ్మల పాల్గొంటున్నారని వారు తెలిపారు.

## 24న ఖమ్మంలో నిరుద్యోగుల నిరసన దీక్ష

**-కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కె.నాగేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 22:*



ఈ నెల 24న యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖమ్మంలో నిరుద్యోగుల నిరసన దీక్ష నిర్వహించనున్నట్లు, ఈ దీక్షకు పినపాక నియోజకవర్గం నుండి పెద్దఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కె.నాగేశ్వరరావు కోరారు. ఆయన శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ దీక్షలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీఎల్‌పీ నాయకులు భట్టి విక్రమార్కతోపాటు ఏఐసీసీ సభ్యులు, డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొర్స ఆనంద్, సోలం శివ, పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**-ఈద్గాల వద్ద ప్రార్థనల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు,నాయకులు**

మధిర,ఏప్రిల్22 ప్రభాతవార్త

రంజాన్ పర్వదినాన్ని ముస్లీంలు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నెలరోజుల పాటు ఉపవాసదీక్షలను పాటించిన వీరు నెలవంక శుక్రవారం కనిపించడంతో అల్లాహ్‌అనుగ్రహాన్ని స్మరించుకుంటూ పర్వదినవేడుకలను జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈద్గాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లీంలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని సంబురాలు జరుపుకున్నారు. పట్టణంలోని



డిగ్రీకళాశాల, నందిగామ బైపాస్ రోడ్ వద్ద, ఖాజీపురం గ్రామాలలో ఉన్న ఈద్గాల వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్‌తో పాటు పలువురు నాయకులు వేర్వేరుగా పాల్గొని ముస్లీంలకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా హిందూ ముస్లీంల సోదర ప్రేమ తత్వాలకు ఆలంభనగా ప్రతీకగా జరుపుకునే రంజాన్ పండుగను పురస్కరించుకుని పట్టణంలో, గ్రామాలలో ముస్లీంకుటుంబాలు వారి వారి స్నేహితులు, ఆత్మీయులను వారి ఇండ్లకు పిలిచి ఖీర్‌సేమియాను అందచేయడం, విందుభోజనాలను ఏర్పాటుచేయడం తో మతసామరస్యానికి, స్నేహసోదరత్వాన్ని ప్రతిభింబించేలా పండుగ ఆనందాలను పంచుకున్నారు. స్విమ్మర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో సోదరభావానికి ప్రతీకగా నిర్వహించిన కార్యక్రమంలో సేమియాను పంచి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆదరణ ఫౌండేషన్‌లో వృద్దులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో సుకూర్ దంపతులు నూతన వస్త్రాలను పంపిణీచేసారు.

# 24న నిరుద్యోగర్యాలీని విజయవంతం చేయండి

**-కాంగ్రెస్‌నాయకుల పిలుపు**

మధిర,ఏప్రిల్22ప్రభాతవార్త

టిపిసిసి ఆధ్వర్యంలో ఈనెల 24న ఖమ్మంలో నిర్వహించతలపెట్టిన నిరుద్యోగర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టీ మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ పిలుపు నిచ్చారు. శనివారం మధిరలోని పార్టీ నియోజకవర్గ కార్యాలయం కేశవ్‌భవన్‌లో ఏర్పాటుచేసిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24న సోమవారం సాయంత్రం ఖమ్మంపట్టణంలో నిర్వహించ తలపెట్టిన ర్యాలీతో పాటు సభకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు ముఖ్యనాయకులు హాజరుకాను



న్నారన్నారు. ఈర్యాలీని మధిర మండలం,పట్టణ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుండి నిరుద్యోగ యువత, విద్యార్ధులు, యువకులు, కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు, ఎన్ఎస్‌యుఐ, ఇతర అనుబంధ సంఘాల నాయకులతో పాటు రాజకీయాలకు అతీతంగా నిరుద్యోగయువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో పార్టీకి చెందిన ముఖ్య నాయకులు చావావేణు, మిర్యాలరమణ, తూమాటినవీన్‌రెడ్డి, బాలరాజు, అద్దంకిరవికుమార్, బాణావత్‌రమణ, కర్నాటిరామారావు, పారుపల్లివిజయ్, మాగంప్రసాద్, చక్రి, ఆదిమూలంశ్రీను, బండారు నర్సింహారావు, రాజేందర్, మోదుగుబాబు, వాసిరెడ్డివిజయ్‌కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి పర్యటన విజయవంతం చేయండి

**-కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఖమ్మం తరలిరావాలి**

ఎర్రుపాలెం ప్రభాతవార్త:

ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న నిరుద్యోగ ర్యాలీ, నిరుద్యోగ సభను విజయవంతం చేయాలని, నెల 24న టీపీసీసీ అధ్యకుడు రేవంత్ రెడ్డి ఖమ్మంలో జరిగే నిరుద్యోగ్య సమస్యపై జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరవుతున్నారని ఆయన అన్నారు. కావున మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి నిరుద్యోగులు, విద్యార్ధులు, యువకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, ఎన్ఎస్‌యుఐ విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, ఉపాధ్యకులు బండారు నరసింహారావు,



పీఏసీఎస్ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, కంచర్ల వెంకట నరసయ్య, యన్నం పిచ్చిరెడ్డి, షేక్ జానిబాషా, దేవరకొండ శ్రీను, భానావత్ శ్రీను, సర్పంచ్ ఎర్రు వెంకటరావ్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, షేక్ ఇస్మాయిల్, మల్లెల లక్ష్మణరావు, పిల్లి బోస్ బాబు, గుడేటి బాబు, సూరంశెట్టి రాజేష్, సగుర్తి వెంకటనారాయణ, నందిగం ప్రభాకర్, బొగుల చిట్టిరెడ్డి, దేవరకొండ అనీల్‌కుమార్, దేవరకొండ ఏడుకొండలు, టి.మేరీ చెన్నయ్య, దేవరకొండ వెంకటరత్నం, గుడేటి మోహన్‌రావు తదితరుల పాల్గొన్నారు

## రాహూల్‌గాంధీ జోడో యాత్రను వివరించడమే హాత్ సే హాత్ జోడో యాత్ర సారాంశం

ఎర్రుపాలెం ప్రభాతవార్త:

హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా శనివారం జమలాపురం గ్రామంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీతో కలిసి ఇంటింటికి తిరుగుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన జోడో యాత్ర గురించి వివరిస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు వెంటనే రూ.2లకలు రుణమాఫీ, ఇందిరమ్మ ఇంటికి రూ.5లకల ఆర్థిక సహాయం, రైతు పంటకు గిట్టుబాటు ధర, రైతుకు పెట్టుబడికి ఎకరానికి రూ.15వేలు ఆర్థిక సహాయం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇంకా మరిన్ని పథకాలు ఇస్తుందని తెలియజేస్తూ, బీఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని ప్రజల సంకేమాన్ని తుంగలో తొక్కారని, ఇకపై మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని, ప్రతి సంకేమ పథకాన్ని కాంగ్రెస్ నిర్వర్తిస్తుందని తెలియజేస్తూ ప్రతి ఇంటికి వెళ్ళి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యకులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పిసిసి సభ్యులు శ్రీలం ప్రతాపరెడ్డి, ఉపాధ్యకులు బండారు నరసింహారావు, పీఏసీఎస్ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, కంచర్ల వెంకట నరసయ్య, యన్నం పిచ్చిరెడ్డి, దేవరకొండ శ్రీను, భానావత్ శ్రీను, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,



మల్లెల లక్ష్మణరావు, పిల్లి బోస్‌బాబు, గుడేటి బాబు, సూరంశెట్టి రాజేష్, పార్శ్వపు ప్రసాద్, నందిగం ప్రభాకర్, బొగుల చిట్టిరెడ్డి, దేవరకొండ అనీల్‌కుమార్, టి.మేరీ చెన్నయ్య, దేవరకొండ వెంకటరత్నం, గద్దల రాజారత్నం, గద్దల జమలయ్య, గద్దల రాబర్ట్ తదితరులు పాలొన్నారు.






## ప్రారంభమైన రాజశ్యామల యాగం

**-ఐదురోజుల పాటు మడుపల్లిలో కార్యక్రమాలు**



మధిర, ఏప్రిల్22ప్రభాతవార్త

మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లిలో కొలువై ఉన్న శ్రీరాజరాజనరేంద్రస్వామి ఆలయంలో ఆలయ పునఃప్రతిష్ఠ జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా శనివారం నుండి రాజశ్యామలాయాగంను నిర్వహిస్తున్నారు. యాగ నిర్వహణకు గాను పెద్ద ఎత్తున 30మందికి పైగా రుత్విక్‌లతో వేదమంత్రాలు, వైఖానస సాంప్రదాయ పద్ధతుల్లో ఈ బృహత్తర సమస్తజనశ్రేయో యాగాన్ని కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం ప్రత్యేక హోమాలు, పూజల అనంతరం మధిర భరత్‌విద్యాసంస్థల అధినేత శీలంవెంకటరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ విద్యాలత దంపతులతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన జంటలు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్న వితరణ కార్యక్రమాన్ని శీలంవెంకటరెడ్డి దంపతులు వారి కుమారుడుకోడలు భరత్‌రెడ్డి,సౌజన్యల వివాహవార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చేసారు. కౌన్సిలర్ తొగరు వరలక్ష్మిఓంకార్, ఆలయ ఛైర్మన్ వేల్పులశ్రీను, శీలంలింగారెడ్డి, శీలంవీరవెంకటరెడ్డి, ఎదురుగోపిరెడ్డి, కౌన్సిలర్ అరిగెరజిని దంపతులు పాల్గొనగా, ఈక్రతువు ఆలయ ప్రధాన అర్చకుడు దాములూరి సతీష్‌శర్మ నేతృత్వం కొనసాగింది.

## 25న మధిరలో బిఆర్ఎస్ ఆత్మీయసదస్సు



మధిరటౌన్,ఏప్రిల్22ప్రభాతవార్త

మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయసదస్సును ఈనెల 25న మధిరలోని రెడ్డిగార్డెన్స్‌లో నిర్వహించనున్నారు. ఈమేరకు నియోజకవర్గ ఇంఛార్జ్,జడ్పీచైర్మన్ లింగాలకమల్‌రాజ్ శనివారం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి వేధిక ప్రాంతంలో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో మధిర సిఐ ఒడ్డేపల్లి మురళి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని మామిళ్ళవారిగూడెం గ్రామానికి చెందిన మద్దల రాజు ద్విచక్రవాహనంపై స్వగ్రామం తిరిగి వెళ్తుండగా మండల పరిధిలోని తిమ్మాపురం వద్ద ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. దీంతో అతని తలకు బలమైన గాయం కాగా స్థానికుల సహకారంతో అశ్వారావుపేట వైద్యశాలకు తీసుకువచ్చారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలి



**టేకులపల్లి (ఇల్లెందు), ప్రభాతవార్త :**
ఈనెల 25న ఇల్లెందులో జరిగే బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని టేకులపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్, బోడ బాలు కోరారు. శుక్రవారం టేకులపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, రైతుబంధు సభ్యులు, ఆత్మ కమిటీ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ మండల కమిటీ సభ్యులు రైతుబంధు కోఆర్డినేటర్లు, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంఘాలకు చెందిన వారంతా విధిగా హాజరు కావాలని వారు కోరారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు చీమల సత్యానారాయణ, నాయకులు బానోత్ రామానాయక్, బర్మావత్ శివకృష్ణ, ఎనుగంటి అర్జున్‌రావు, బానోత్ రవీందర్, తేజావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## వీవోఏల సమ్మెకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
వీఏవోల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఇల్లెందు తహసీల్దార్ కార్యాలయం ముందు వీవోఏలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మెకు దిగారు. చీమల వెంకటేశ్వర్లు సంఘీభావం తెలుపుతూ ఐకేపీ వీవోఏల సమస్యల పరిష్కారం అయ్యేంత వరకు కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన ఉండి పోరాడుతుందని తెలిపారు. వీవోఏల డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26 వేలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు దొడ్డా డానియల్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి హరికృష్ణ, తిలక్‌నగర్ సర్పంచి ధనసరి స్రవంతి, రాజు, మండల ప్రధాన కార్యదర్శి పూనెం శ్రీరాములు, నాయకులు అరెం కిరణ్, బానోత్ శ్రీను, భూక్యా వీరన్న, అలెం రవి, బర్ల రామ్మూర్తి, కుంజ బాలకృష్ణ, వెంకన్న, మాధార్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు కొమ్మల్లో అల్లుకు పోయిన విద్యుత్తు తీగలు..
*- గాలి దుమారానికి నిరంతరంగా విద్యుత్తు అంతరాయం*

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



విద్యుత్తు లైన్ కింద మొక్కలు నాటడంతో అవి ఇప్పుడు ఏపుగా ఎదిగి పెద్దపెద్ద చెట్లయ్యాయి. అవి విద్యుత్తు తీగల్లోకి అల్లుకు పోవడంతో తరచూ వచ్చే గాలి దుమారానికి విద్యుత్తు అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఇది ఇల్లెందు పట్టణంలోని ఏడో వార్డులోని పరిస్థితి. విద్యుత్తులైన్ల కింద చెట్లు పెట్టడంతో కొమ్మలు పెరిగి తీగల సందుల్లో నుంచి పైకి పోయి గాలికి ఊగిసలాడి మంటలు వస్తూ విద్యుత్తు అంతరాయం ఏర్పడిందని వార్డు కౌన్సిలర్ సామల మాధవి రవితేజ తెలిపారు. గురువారం రాత్రంతా తరచూ విద్యుత్తు అంతరాయం ఏర్పడటమే కాకుండా, ఏకంగా అర్ధరాత్రి నుంచి విద్యుత్తు సరఫరా లేకుండా పోవడంతో వేసవి ఎండలకు విద్యుత్తు అంతరాయంతో ఫ్యాన్లు లేక అవస్త పడ్డట్టు వెల్లడించారు. తక్షణమే పెరిగిన చెట్ల కమ్మలను తొలగించి అంతరాయం లేకుండా చూడాలని వార్డు కౌన్సిలర్ కోరారు. ఇప్పటికే మున్సిపల్ కమీషనర్‌కు కూడా వినతి పత్రం అందజేశామని తెలిపారు.

## 25న జరిగే విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
పండుగ వాతావరణం లాగా ఈనెల 25న ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ యార్డులో జరగబోయే బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆదేశంతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు. సమావేశంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ తివారి, ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబి, ఎస్కె పాషా, పరి శ్రీనివాస్, సునేష్‌నాయక్, సనా రాజేష్, రాఘువరపు రాకేష్, వసంతరావు, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, గంద్రతి చంద్రావతి, బాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## జేకే-5 ఓసీలో సేఫ్టీ మేనేజ్మెంట్‌పై అవగాహన సదస్సు నిర్వహణ



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఓసీలో సేఫ్టీ మేనేజ్మెంట్ అమలుపై శనివారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీఎం కార్పోరేట్ సేఫ్టీ ఎ.గోపాలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సేఫ్టీ మేనేజ్మెంట్‌పై ఆస్ట్రేలియాలో శిక్షణ తీసుకొని, అక్కడ అనుసరిస్తున్న పద్దతులను సింగరేణి సంస్థలో వాటిని అవలంభించేందుకు ఉద్యోగులందరికీ భద్రతపై అవగాహన పెంపొందించామన్నారు. భద్రతపై నూతన పద్దతులను అవలంబించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించాలని ఉద్యోగులందరికీ సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, మైన్ మేనేజర్ పులి పూర్ణచందర్, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి జి.శ్రీహరి, గుర్తింపు సంఘం కార్యదర్శి జి.సంజీవరావులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం నిర్వహణ



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న ఆజాది కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం 111వ వారం కార్యక్రమంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం నిర్వహించారు. కార్యమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు పాల్గొని మాట్లాడారు. సహజ వనరుల లభ్యత తగ్గుముఖం పడుతున్న వేల దేశార్ధిక ప్రగతి ప్రధాన మూలమైన ఇంధనాన్ని ఆదా చేయాలని అన్నారు. సౌరశక్తి పునరుత్పాదక శక్తి వాతావరణంలో అనేక మార్పులు జరుగుతున్న నిమిత్తం సింగరేణి సంస్థలో యాజమాన్యం అనేక చర్యలను చేపడుతుందని, వాటిని అధిగమించేందుకు తగు వంతు కృషి సాధ్యమైనంతగా ఇంధన అవసరాలను తగ్గించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్వోటుజీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం ఐఈడీ ఎం.గిరిధరరావు, డీజీఎం ఫైనాన్స్ రామచంద్ర, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ప్రాజెక్టు అధికారులు బి.వెంకటేశ్వర్లు, ప్రహ్లాద్, డీజీఎం వర్క్‌షాప్ శేఖర్‌బాబు, ఎస్ఈ సివిల్ డాక్టర్ ఆదినారాయణ పాల్గొన్నారు.

## ఏరియాలోని అన్ని విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశం



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జీఎం కార్యాలయంలో శనివారం గనులు, విభాగాల అధిపతులతో ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో స్టోర్స్‌లో జరిగిన దొంగతనం, తదనంతర పరిణామాలపై, ఇక ముందు దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు. రెండు రోజులుగా వివిధ పత్రికల్లో కాంటాక్టు మహిళా ఉద్యోగిని విషయంలో ఒక అధికారి అసభ్య ప్రవర్తన అంశాలు, ఇకముందు మహిళా ఉద్యోగులతో పని ప్రదేశాలలో సరైన ప్రవర్తనతో మెలగడం, ఇటువంటి విషయాలు పునరావృతం కాకుండా ప్రతి అధికారి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంటర్నల్ కమిటీ చైర్ పర్సన్, ఇతర సభ్యులకు కాంటాక్టు ఉద్యోగిపై అనుచిత ప్రవర్తనపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని తెలిపారు. కంపెనీ ప్రతిష్టకు ఎటువంటి భంగం కలగకుండా ప్రతీ అధికారి కంపెనీ నియమాలను అనుసరించి నడుచుకోవాలని సమావేశంలో వివరించారు. కార్యక్రమంలో అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలతోనే హక్కులు సాధ్యం




**బయ్యారం, ఏప్రిల్22, ప్రభాతవార్త**
సిపిఐ (ఎం.ఎల్) ప్రజాపంథ సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ(ఎం.ఎల్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, లెనిన్ 53వ జయంతిని మండలకేంద్రంతోపాటు కొత్తపేట, కోటగడ్డ, ఇర్సులాపురం గ్రామాలలో జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం.ఎల్)ప్రజాపంథ సంయుక్త మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ.. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ కార్మికవర్గ పొత్తుల నుండి జన్మించిందని కమ్యూనిస్టులో విప్లవకారులు అనేకమంది అక్రమ నిర్బంధాన్ని, జైలు జీవితాన్ని గడిపి వారి అమూల్య ప్రాణాలను ఎర్రజెండా కోసం త్యాగం చేశారన్నారు. బిజెపి ప్రభుత్వం ఫాసిజాన్ని ముందుకు తీసుకొచ్చి మత విద్వేశాన్ని రెచ్చగొడుతుందని దీనికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమాలకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మగాని సత్యం, నూతక్కి మధుసూదన్‌రావు, లచ్చయ్య, అశోక్, శ్రీను, సోమన్న, రవి, భద్రయ్య, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## వర్షభీబత్సంతో రోడ్డున పడ్డ కుటుంబాలు



**కురవి, ఏప్రిల్22, ప్రభాతవార్త**
ఉరుములు, మెరుపులతో కూడిన గాలివానతో మండలకేంద్రంతోపాటు మండలంలోని కందికొంత, నెరడ గ్రామాలలో పలు ఇల్లు కూలిపోగా విద్యుత్ స్థంభాలు విరిగిపడ్డాయి. రాత్రి ప్రశాంతంగా ఉన్న ఊళ్లు అకాల గాలివానతో తెల్లవారేసరికి అగమ్యగోచరంగా తయారయ్యాయి. కందికొండలోని ఎస్సీ కాలనీలో చెట్లుకూలి విద్యుత్‌స్థంభాలు విరిగి పడ్డాయి. ఇండ్ల పైకప్పులు గాలికి ఎగిరిపోయాయి. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడడంతో మండలంలోని పలు గ్రామాలు అంధకారంలోనే ఉన్నాయి. అధికారులు పర్యటించి తమకు న్యాయం చేయాలని ఇల్లు కూలిపోయిన బాధితులు వేడుకుంటున్నారు.

# ప్రవక్త బోధనలు ప్రపంచ మానవాళికి అనుచరణీయం

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి**

**కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 22 -ప్రభాతవార్త: మహ్మద్ ప్రవక్త బోధనలు ప్రపంచ మానవాళికి అనుచరణీయమని, ప్రతీ ఒక్కరూ ప్రవక్త చూపిన శాంతిమార్గంలో పయనించి శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా శనివారం బోడగుట్ట, రామవరంలోని ఈద్గాల వద్ద జరిగిన ప్రత్యేక నమాజ్‌లో పాల్గొని ఆయన ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు ఆచరించే ఫిత్రా, జకాత్ లాంటి నియమాలు పేదవాడి ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకుందని, తన సంపాదనలో కొంత భాగాన్ని పేదల ఆకలి తీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైందన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, నయీం ఖురేషి, పెద్దలు అహ్మద్ జుబేర్ అహ్మద్, ఆబీద్ హుస్సేన్, ఇస్మాయిల్, అమీర్, గాజీ సలావుద్దీన్‌లు పాల్గొన్నారు.




## అల్లా దయ వల్ల నియోజకవర్గ ప్రజలు చల్లగా ఉండాలి

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



కొత్తగూడెం, ఏప్రిల్ 22 -ప్రభాతవార్త: అల్లాహ్ దయ వల్ల నియోజకవర్గ ప్రజలందరూ చల్లగా ఉండాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం బోడగుట్ట ఈద్గాలో జరిగిన రంజాన్ ప్రత్యేక నమాజ్‌లో ఆయన పాల్గొని పండుగ శుభాకంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో ప్రియమైందని, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు ముస్లింల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంఏ రజాక్, కాసుల వెంకట్, మసూద్, యూసుఫ్, అన్వర్‌పాషా, యాకూబ్, 22వ వార్డు యాకూబ్, సాధిక్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## పీవీకే5 గనిని సందర్శించిన మెయిన్ ఆస్పత్రి వైద్యులు



కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 గనిని ప్రధాన ఆస్పత్రి వైద్యుల బృందం శనివారం సందర్శించారు. గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రంల సూచనలతో గనిలోకి దిగి కార్మికులు పనిచేసే ప్రదేశాలను పరిశీలించారు. డాక్టర్ల బృందం పీవీకే 5లోని ప్రొడక్షన్ జరిగే కంటిన్యూయస్ మైనర్ వద్దకు వెళ్లి కారిమ్రకులతో మాట్లాడారు. గర్మీ గుళాయిల్లో చెమటోడ్చి కష్టించి పనిచేసే కార్మికులకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రేష్మా, దివ్యశ్రీ, వినూత్న, సువర్ణరేఖ, ఆస్పత్రి వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, పీవీకే వెల్ఫేర్ ఆఫీసర్ అజయ్, అసిస్టెంట్ మేనేజర్ అనిల్ సాగర్, పిట్ సెక్రటరీ చిలక రాజయ్యలు పాల్గొన్నారు.

## కొమరయ్య సతీమణి మృతికి సంతాపం

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త: సింగరేణి సివిల్ డిపార్ట్‌మెంట్‌లో వాల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న మల్లారపు కొమరయ్య సతీమణి మల్లారం పద్మ మూడు రోజుల క్రితం గుండెపోటు రావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఖమ్మంలో శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ నాయకులు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పూలమాల వేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్, ఎస్కే గౌస్, మహ్మద్ సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, వెజ్జాల శ్రీనివాస్, పాసి, రహీంపాషా, ప్రదీప్, కొండల్, రమేష్, జగదీష్, బండారు కొమరయ్య, కే.శ్రీనివాస్, అమర్‌లాల్, కలవల శ్రీను, దశరథ్, ఈశ్వర్, ఎన్‌వీరావు, చారీ, శ్రీనివాస్‌లు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.



## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

**- ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లింలు**



జూలూరుపాడు, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త: రంజాన్ పండుగను ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం సాయంత్రం నెలవంక కనపించడంతో ముస్లీం సోదరులు శనివారం ఈదుల్ ఫిత్ర్ పండుగను నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసంలో అత్యంత భక్తి శ్రద్దలతో నెల రోజులు ఉపవాసం ఉంటూ రంజాన్ మాసంపు ప్రత్యేక నమాజ్ తరావీలో పూర్తి ఖురాన్‌ను పటనం చేస్తూ ప్రత్యేక నమాజ్‌ను చేశారు. రంజాన్ మాసంలో ముస్లీంల పవిత్రం గ్రంథం ఖురాన్ అవతరించిందని విశ్వసిస్తారు. మత ప్రవక్త మహ్మద్ సలల్లాహు అలైహి వసల్లా ఆచరణలు పాటిసూనత ఈ నెలలో అత్యంత పవిత్రమైన షబేఖదర్ రాత్రి జాగరణ చేస్తారు. రంజాన్ నెలలో ప్రతీ రోజు సాయంత్రం 6.30 గంటల తర్వాత ఉపవాస దీక్షలను విరమించి ఇఫ్తారన విందులో పాల్గొంటారు. శుక్రవారం నెలవంక కనిపించడంతో ఉపవాస దీక్షలను విమరించి శనివారం రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. జామా మజీద్ మౌల్వి సాహెబ్ షేక్ ఆరీఫ్ ఈద్ ఉల్ ఫిత్ర ప్రత్యేకతను సోదరులకు వివరించారు. అనంతరం ఈద్ ఉల్ ఫిత్ర నమాజ్‌లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ ప్రత్యేక నమాజ్ ఈద్గా వద్ద జామా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు షేక్ సిద్దిక్, ఉపాధ్యక్షుడు షేక్ జానీ మియా, కమిటీ సభ్యులు బాబు, బాబాజీ, రజాక్ పాషా, యూసఫ్, బాజీ, చాంద్ పాషా, నాగుల్ మీరా, మస్తాన్, సుభాని, నాగుల్ మీరా, యాకూబ్, మహబూబ్, షఫీ పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



కొత్తగూడెం, ఏప్రిల్ 22 -ప్రభాతవార్త: త్యాగానికి, సోదరభావానికి, మత సామరస్యానికి ప్రతీకగా ముస్లీంలు జరుపుకునే పండుగ రంజాన్ అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లీం సోదరులను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ సంవత్సరం ముస్లీం సోదర, సోదరీమణులు అత్యంత నిష్టతో శక్తి శ్రద్దలతో ఉపవాస దీక్షను పాటించి తమ ఆదాయంలో కొంత భావాన్ని దానం చేసి ఆత్మ సంతృప్తి పొందుతారని, పవిత్ర ఖురాన్‌లోని అల్లాహన ఆజ్ఞలు, మహ్మద్ ప్రవక్త బోధనలు మనసావాచా కర్మణ ఆచరించడమే ఇస్లాం మత సారాంశమన్నారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, గుడివాడ రాజేందర్, అల్లకొండ శరత్, సందేలా సందీప్, తాటిపాముల హరికృష్ణ పాల్గొన్నారు.

## రంజాన్ ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్న ఎడవల్లి



పాల్వంచ, ఏప్రిల్ 22 -ప్రభాతవార్త: ముస్లీంల పవిత్ర పండుగ రంజాన్ సందర్భంగా పాల్వంచ ఇందిరా కాలనీ ఈద్గా వద్ద ముస్లీం సోదరులను టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల కఠినమైన ఉపవాస దీక్షలు అనంతరం వచ్చే ఈ పండుగ ఎంతో పవిత్రమైందని, ముస్లీంలు తమ మధ్య ఉన్న విబేధాలు, వివాదాలు మర్చిపోవడానికి, ఆ ఏడాదిలో ఏర్పడ్డ కక్షలు, కార్పణ్యాలు మర్చిపోయి ఒకరినొకరు క్షమించుకోవడానికి ఈద్ ఉల్ ఫిత్ర్ ఒక అవకాశంగా తీసుకోవాలని, సంప్రదాయంగా ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈద్ ప్రార్థనలు చేయడానికి ముందు పేదలకు దానధర్మాలు చేయడం గొప్ప సందేశమన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, చాంద్‌పాషా, పైడిపల్లి మనోహర్‌రావు, షఫీ, చంద్రగిరి సత్యనారాయణ పాల్గొన్నారు.

## అన్ని మతాల వారికి అల్లా ఆశీస్సులు ఉండాలి: కొత్వాల

పాల్వంచ, ఏప్రిల్ 22 -ప్రభాతవార్త: అన్ని మతాల సారాంశం పరోపకరామేనని, అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రంజాన్ సందర్భంగా శనివారం పాల్వంచ ఇందిరాకాలనీలో ఈద్గా వద్ద ముస్లీంలను కలుసుకొని ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంతపురి రాజుగౌడ్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, మదార్, సైదూలు, సందు ప్రభాకర్, కొత్తపల్లి సోమయ్య, నారకట్ల రాజశేఖర్, కుమ్మరి కుంట్ల నాగ, బాయమ్మ, రావూరి నాగేశ్వరరావు, తెలంగాణనగర్ గిరి తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

## -ముస్లీంలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీ.ఐ దోమల రమేష్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని పలు మసీదుల్లో రంజాన్ పర్వదినాన్ని ముస్లీంలు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న అన్వర్ ఈ మసీద్‌లో ఈదుల్ ఫితర్ నమాజ్ కొరకు అధిక సంఖ్యలో ముస్లీంలు హాజరై నమాజ్ చేశారు. ఈ సందర్భంగా మజీద్ ఇమామ్ ఖయ్యూం ముస్లీంలకు సందేశాన్ని ఇస్తూ నెల రోజులు కఠిన ఉపవాస దీక్షలు, దాన ధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో కొనసాగి మహ్మద్ ప్రవక్త లా ఇల్లాహా ఇల్లాల్లా అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుండి కాపాడేందుకు



సృష్టించిన ఈ రంజాన్ మాసంను ముగించుకుని ఈద్ ఉల్ ఫిత్తర్ (రంజాన్ పర్వదినం) జరుపుకుంటున్న ముస్లీంలందరికి హృదయపూర్వక ఈద్ ముబారక్‌ను తెలియజేశారు. రంజాన్ పండుగ మానవుల్లో అత్యున్నత మానవీయ విలువలను పరస్పర ప్రేమానురాగాలను పెంపొందిస్తుందని సమాజంలో సమానత్వం, సోదరభావం, సామరస్య వాతావరణాన్ని కల్పిస్తుందని, రంజాన్ స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని, మజీద్ ఇమామ్ ఖయ్యూం ముస్లీంలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సీఐ దోమల రమేష్, ఎస్సై రవికుమార్, నమాజ్‌లో పాల్గొని ముస్లీంలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ గిఫ్ట్ ప్యాక్‌లను ముస్లీంలకు పంపిణీ చేశారు. అనంతరం అలింగనం చేసుకుని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లీం పెద్దలు ఎం.డీ.ఖేగ్, ఎం.డీ.జానిపాషా, షేక్ హుస్సేన్ అహ్మద్, కణితి రాముడు, రహీం, రబ్బాని, సంషుద్దీన్, అన్వర్, అక్బర్, షాజహాన్, సాధిక్, సలీం, అజ్మల్ తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో భక్తులకు ఉచిత ప్రసాదం

### -ప్రసాద పంపిణీని ప్రారంభించిన ఈవో రమాదేవీ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం ఉచిత ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవీ శనివారం ప్రారంభించారు. పర్ణశాల దేవాలయంలో ప్రతి శనివారం, ఆదివారం స్వామి వారికి రాజభోగ నివేదన అనంతరం భక్తులకు ఉచిత ప్రసాద వినియోగ కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా శనివారం ప్రారంభించారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈవో రమాదేవీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రావణ్‌కుమార్, భవానీ రామకృష్ణ, ఆలయ సూపరింటెండెంట్ శేఖర్, సీసీ అనిల్, ఆలయ ఇంచార్జ్ ప్రసాద్, సిబ్బంది శివ, రాము, పర్ణశాల దేవాలయ వేదపండితులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరుశురాం జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ

**సారపాక ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండలం భద్రాద్రికొత్తగూడెం జిల్లా సాకేతపురి సారపాక గ్రామంలో శనివారం పరశురామ జయంతి, అక్ష తృతీయ సందర్భంగా సాకేతపురి(సారపాక) నాలుగు రోడ్ల కూడలి వద్ద 200 లీటర్ల చల్లని మజ్జిగ ఉచితంగా వితరణ చేసారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా డిస్పోజబుల్ గ్రాసులను వాడలేదు.న ఈ కార్యక్రమాన్ని సాకేతపురి బ్రహ్మణ సంఘం, గాయత్రి బ్రహ్మణ సంఘం సౌజన్యంతో నిర్వహించారు. మండల అధ్యక్షులు వెల్ది మోహన్ శర్మ ప్రారంభించారు. కార్యదర్శి సాయికిరణ్, ట్రెజరర్ రాధాకృష్ణమూర్తి, విఎస్ఎస్‌కే శర్మ, గౌరవ సలహాదారులు ఎం.వి.సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



నెలరోజులుగా కఠోర ఉపవాసాలు చేసి నేడు ఈద్-ఉద్-ఫీతర్(రంజాన్) నమాజ్‌ను అత్యంత భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రం నందు ప్రాచీన గొమ్మురు ఈద్గా దగ్గర ముస్లింలని కలిసిన ఎస్ఐ సంతోష్ శుభాకాంక్షలు తెలియజేశారు. నమాజ్‌కు తగిన ఏర్పాట్లను జామ మస్జిద్ కమిటీ వారు నిర్వహించారు. అదేవిధంగా మండలం జింకలగూడెం గ్రామంనందు మైనార్టీలు ఏర్పాటు చేసుకున్న ఈద్గా ప్రార్ధనకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బట్టా విజయ్ గాంధీ హాజరై, ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రంజాన్ ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే

**సారపాక, ప్రభాతవార్త:**



రంజాన్ పర్వదినం సందర్భంగా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక, తాళ్లగుమ్మూరు నందు ముస్లింల పవిత్ర స్థలమైన ఈగ్గాలో ఏర్పాటు చేసిన ప్రార్ధనలలో భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరయ్య మాట్లాడుతూ.. ముస్లింలు ప్రజల ప్రశాంతత కోసం ఇన్ని రోజులు ఉపవాసాలతో చేసిన ప్రార్ధనలు సఫలం కావాలని, అల్లా దీవెనలతో ప్రజలకు సకల శుభాలు కలగాలని కోరుతున్నట్లు ఆయన మాట్లాడారు. జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహబూబ్ అలీ, పినపాక నియోజకవర్గ నాయకులు బట్ట విజయ గాంధీ, కనితి కృష్ణ, బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బెల్లంకొండ వాసు, సారపాక పట్టణ అధ్యక్షులు యల్లంకి రామకృష్ణ, మహబూబ్ ఖాన్, రహమాన్ షరీఫ్, గద్దల వీరయ్య, ముస్లిమ్ల మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఫిర్యాదు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులపై బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అవినీతి ఆరోపణలు చేశారని, కేటిఆర్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు లంకా శ్రీనివాసరావు, పిలకా వెంకటరమణారెడ్డి, కనుబుద్ధి దేవా, దర్శి సాంబశివరావు, అన్నె నారాయణమూర్తి, బైరెడ్డి సీతారామారావులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్‌కు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, దామెర్ల శ్రీనివాసరావు, బొల్లి శేఖర్, కుమ్మరికుంట్ల తదితరులు ఉన్నారు.




## పోడు సాగుదారులకు హక్కుపట్టాలు ఇవ్వాలి

### -సీపీయం ఆధ్వర్యంలో ఉద్యమిస్తాం ..

### -సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు సాగుచేసుకుంటున్న వారికి హక్కుపత్రాలు ఇవ్వాలని లేని పక్షంలో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల పరిధిలోని కొత్తపల్లి, మారాయిగూడెం, లచ్చిగూడెం, నారాయణరావుపేట తదితర గ్రామాల సీపీయం పార్టీ జోన్ జనరల్ బాడీ సమావేశం ములకపాడు గ్రామంలోని వీరభద్రం అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిదిగా మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ .. ఆదివాసీలు తరతరాలుగా సాగుచేస్తున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని దుమ్ముగూడెం మండలంలో సుమారు 7వేల కుటుంబాలు 17వేల ఎకరాలు సాగు చేస్తున్నారని, ప్రభుత్వం వారి వద్ద నుండి ధరఖాస్తులు తీసుకున్నా ఇంత వరకు హక్కు పత్రాలు అందించలేదని ఆయన దుయ్యబట్టారు. మండలంలోని ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్‌ను పునఃరుద్ధరించి ఆదివాసీ భూములను సస్యశ్యామలం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీయం పార్టీ నియోజకవర్గ కో.కన్వీనర్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, సోయం నాగమణి, ప్రసాద్,టి.తిరుపతిరావు, పెనుబల్లి సీతమ్మ, ఉబ్బా భద్రయ్య, పెనుబల్లి ప్రసాద్, రామారావు, అర్జున్, భూపతి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా లెనిన్ 153వ జయంతి వేడుకలు

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**



స్థానిక సీపీఐ (ఎం.ఎల్) ప్రజా పంద ఆధ్వ ర్యంలో ఆర్.భాస్కర్ అధ్యక్షతన లెనిన్ 153వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కెచ్చెల కల్పన మాట్లాడుతూ .. మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ కార్మిక వర్గ ఉద్యమానికి, కమ్యూనిస్టు విప్లవోద్యమానికి సిద్ధాంతిక భూమికను జోడించిన మహనీయుడని కొనియాడారు. లెనిన్ అందరికి ఆదర్శవంతుడని, అతని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఆర్.శారద, ముత్యాలరాణి, అనురాధ, శాంతి, బీ.రమణమ్మ, ఆదిత్య, అమ్ములు, గోకిల్, తదితరులు పాల్గొన్నారు.




## ఐటీడీఏ ముట్టడిని విజయవంతం చేయాలి

చర్ల (ప్రభాతవార్త):



భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో ఏప్రిల్ 24న గిరిజన సమస్యలపై భద్రాచలం ఐటీడీఏ ముట్టడిని విజయవంతం చేయాలని చర్ల మండలంలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోయం బాబూరావు, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని ఈ సందర్భంగా బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపురి సురేష్, మండల అధ్యక్షులు నక్క కన్నారావు, రాచకొండ అనిల్, సోమరాజు, చందు, ప్రవీణ్, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌డిఎం కో ఆర్డినేటర్‌గా నల్లపు

చర్ల (ప్రభాతవార్త):



రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ ఈ దఫా అధికారం చేజిక్కుకోవాలని పావులు కదుపుతుంది. అందులో భాగంగా రాష్ట్రంలోని ఎస్టీ నియోజకవర్గాలలో పార్టీని పటిష్ఠ పరిచి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయా నియోజకవర్గాలలో లీడర్ షిప్‌లను డౌలప్ చేస్తుంది. అందుకు అనుగుణంగా ఇంచార్జిలను నియమించింది. భద్రాచలం(ఎస్‌టి) నియోజకవర్గానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రస్తుత పిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్‌ను నియమించింది. ఈ మేరకు నియామక ఉత్తర్వులను ఆ పార్టీ ఆదివాసీ జాతీయ కమిటీ అధ్యక్షుడు శివాజీరావు మోజె నుండి అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. పార్టీ తనపై ఉన్న నమ్మకంతో బాధ్యతలను అప్పగించిందని, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో రెండు దఫా గెలుపు ఖాయం అన్నారు. అందుకు అనుగుణంగానే ఇప్పటి నుండి ప్రత్యేక కార్యచరణతో ముందుకు సాగుతామన్నారు.

-నల్లపు నియామకం పట్ల హర్షం

భద్రాచలం నియోజకవర్గ ఎల్‌డిఎం(లీడర్ షిప్ డెవలప్‌మెంట్) కో ఆర్డినేటర్‌గా నల్లపు దుర్గాప్రసాద్‌ను నియమించడం పట్ల యూత్ కాంగ్రెస్ నాయకుడు చీమకుర్తి సాయిచరణ్ హర్షం వ్యక్తం చేసారు.

## లెనినిజం వెలుగులో నూతన ప్రజాస్వామ్య విప్లవానికి పోరాడుదాం

-సీపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ

సారపాక,(ప్రభాతవార్త) :

ఏప్రిల్ 22 సిపిఐ(ఎంఎల్) ఏర్పడి 54 సంవత్సరాలు అవుతుందని, ఈ వెలుగులో మార్క్సిజం లెనిజం మావో ఆలోచన విధానం వెలుగులో నూతన ప్రజాస్వామ్య విప్లవంకై పోరాడాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సారపాక సెంటర్, బంజారాలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జెండాను సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ సభ్యుడు వైఎస్ రెడ్డి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నూతన విద్యా విధానం, గోసంరక్షణ పేరుతో, హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కుల, మత భేదాలను సృషిస్తూ 44 లేబర్ చట్టాలను, నాలుగు కోడ్‌లుగా విభజించి ప్రజలందరినీ బానిసత్వంలోకి నెడుతున్నారని, దీనికి వ్యతిరేకంగా అందరూ కలిసి ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు వీరమళ్ల ఉమ, జక్కుల రాంబాబు, పివైఎల్, జిల్లా నాయకులు బర్ల రామకృష్ణ, ఐఎఫ్‌టియు నాయకులు ముత్యాల దుర్గారావు, ఇరుగు వినోద్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన మక్క...

- 30 ఎకరాల్లో మొక్కజొన్న పంట నాశనం
- ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు



పాల్వంచ, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త:

ఆరుగాలం కష్టించి రేపో మాపో ఇక పంట కోయిద్దామనుకుంటున్న రైతుల ఆశలకు అగ్ని రూపంలో అడిఆశలు చేసింది. పంట కోయించిన తరువాత మిగిలిన అప్పులు ఎంతో కొంత తీర్చుకుందామని ధీమాగా ఉన్న వారికి కన్నీరే మిగిలింది. పెట్టిన పెట్టుబడులు పోయి,



చేతికందిన పంట కూడా నాశనం అయితే ఆ రైతులు విలపిస్తున్న తీరు అందరినీ కలచివేసింది. అసలే ఏం జరిగిందో పొలంలో ఉన్న పంట ఎలా కాలిపోయింది... పొలాల నుంచి వెళ్తున్న 11కేవీ హెచ్‌టీ లైన్ కారణంగా మంటలు చెలరేగాయా... లేదా ఎవరైనా ఆకతాయిలు చేసిన పనో అర్థం కావడం లేదు. ఏది ఏమైనా కానీ అన్నదాతలు నష్టపోయాడు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంట సుమారు 30 ఎకరాల్లో శనివారం చెలరేగిన మంటలకు కాలిబూడిదైంది.



నేను మూడు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నాను. మొత్తం 30 ఎకరాల్లో మా అందరి పంట కాలిపోయింది. ఏం జరిగిందో ఏమో తెలియదు. షార్ట్ సర్క్యూట్ అయిందా లేదా ఎవరైనా నిప్పంటిచారో అర్థం కావడం లేదు. కానీ మేం మాత్రం నష్టపోయాం. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి. నష్టపరిహారం అందించాలి. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

– ప్రభుత్వం ఆదుకోవాలి :
రాజారాం, పాల్వంచ ఎర్రగుంట

# ముస్లింలకు ఆధ్యాత్మిక చైతన్యం కలిగించే పండుగ రంజాన్

- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



పాల్వంచ, ఏప్రిల్ 22 -ప్రభాతవార్త:

ముస్లిం సోదరులకు ఆధ్యాత్మిక చైతన్యం కలిగించే పండుగ రంజాన్ పండుగ అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ముస్లింల పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షలు ముగింపు, అనంతరం జరిగే పండుగ సందర్భంగా శనివారం పాల్వంచ పట్టణ పరిధిలోని ఇందిరాకాలనీ ఈద్గాలో ముస్లింల ప్రార్థనా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ముస్లింలను కలుసుకొని ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ప్రతీ ఒక్కరం తోటి వారికి సహాయపడితే అల్లాహ్ ఆశీస్సులు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమాల్లో వనమా రాఘవేందర్‌రావు, కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు మంతపురి రాజుగౌడ్, మహిపతి రామలింగం, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, కొంపల్లి సోమయ్య, కాసుల వెంకట్, మదార్, నారకట్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవీ క్లబ్ పాల్వంచ పట్టణ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



పాల్వంచ టౌన్, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త:

పాల్వంచ వాసవీ క్లబ్ వనితా క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం పాల్వంచలోని సాయినదన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. వాసవీ క్లబ్ జిల్లా ఇంచార్జి, వరనతక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, తాటికొండ సురేష్ ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ దోసపాటి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పొలిశెట్టి శివకుమార్, పల్లపోతు సాయి, పెండ్యాల రోజాలక్ష్మిల సమక్షంలో నిర్వహించారు. పట్టణ అధ్యక్షులుగా జూలూరి మల్లేష్, గూడెపు శ్రీనివాస్, జూలూరి మణి, పసుమరిరతి నిర్మల, కొత్తగుండ్ల తేజ ప్రమాణ స్వీకారం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా రీజినల్ సెక్రటరీ దారా మల్లికార్జున్‌రావు, దారా నరసింహారావు, కొత్తగూడెం మహిళా వాసవీ క్లబ్ బాధ్యులు శ్రీలక్ష్మీ, శైలజ, భార్గవి, ములకలపల్లి వాసవీ క్లబ్ అధ్యక్షుడు బిక్కుమళ్ల సుధాకర్, చలువాది రాజ్యలక్ష్మీ, స్వప్న, నాగ,సౌజన్య, హరీష, దీప్తి, పాల్వంచ జోన్ చైర్మన్ రేపాక పద్మజ, చావా సంతోష్, కొత్తగుండ్ల కుటుంబరావు, కొప్పరపు వీరబాబు, మాలే రాజేష్, అపోలో ప్రకాష్, ఉప్పల వెంకటేశ్వర్లు, మణుగూరు డిప్యూటీ గవర్నర్ రమేష్, వంకధార ఇందిర, నరసింహా కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ, సహోదరత్వానికి ప్రతీక రంజాన్

**- ముస్లిం సోదారులకు రంజాన్**

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చల్లా**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పరకాల పట్టణంలోని ఈద్గాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనల్లో సామరస్యం ఆనందం వెల్లివిరియాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని అన్ని మతాలకు సమాన గౌరవం ఇస్తూ మత సామరస్యం కొరకు అహర్నిషలు కృషి చేస్తుందని ఆయన అన్నారు.



ఆర్థికంగా వెనుకబడిన ముస్లింల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని గుర్తు చేసుకున్నారు. రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ, పండుగల సందర్భంగా అధికారికంగా కానుకలు అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



హన్మకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎనుగుల రాకేష్‌రెడ్డి చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు మండిపోతున్న వేళ బాటసారులకు ఉపయోగకరంగా ఉండటం కోసం ఈ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. హన్మకొండ లాంటి నగరాల్లో వివిధ ప్రాంతాల నుండి ప్రజలు రకరకాల పనుల కోసమై నగరంలో పర్యటిస్తూ ఉంటారని అలాంటి ప్రజలకు ఉపయోగ పడాలని ఆకాంక్షించారు. ఎండలు మండిపోతుండటం రాభోయేది మే నెల కాబట్టి బాటసారుల దాహార్తిని తీర్చుకోవడం కోసం వీలుగా ఉండటం కోసం ఈ చలివేంద్రాలు ఉపయోగపడుతాయని అన్నారు. పేద మధ్య తరగతి ప్రజలు దుకాణాల్లో నీళ్ల కొనుక్కొని తాగే స్తామత ఉండకపోవడం వల్ల అలాగే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. కాబట్టి ఇలా చాలా మంది స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. యువత కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని తమకు తోచిన విధంగా నీళ్లను ప్రజలకు అందించే కార్యక్రమం చేయాలని కోరారు. ఎవరైనా ఔత్సాహిక యువజన సంఘాల యువకులు, చలివేంద్రాలు ఏర్పాటు చేసి నిర్వహించడానికి సిద్ధంగా ఉంటే తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవినాయక్, 51వ డివిజన్ అధ్యక్షులు వాసుదేవరెడ్డి, శ్రీనిధి పాఠశాలల కారస్పాండెంట్ నితిన్, రాజేందర్‌రెడ్డి, అనిల్, వెంకటేష్, పద్మజ, ఓంకార్, శివకుమార్, అశోక్, తిరుపతిరెడ్డి, రేవంత్, అఖిల్‌లు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నాగుర్ల

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



రంజాన్ పర్వదినం సందర్భంగా గూడెప్పాడుకు చెందిన ఎండి బాబుమియా రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణవిమోచన కమీషన్ చైర్మన్ నాగర్ల వెంకటేశ్వర్లు తన స్వగ్రహానాకి పిలిచి ఆతిద్యం ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగర్లు వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకోవాలి

పర్వతగిరి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కార్యదర్శి అబ్బదాసి అశోక్ పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టేకులపల్లి మండలంలోని ముత్యాల పాడు గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ భక్య వెంకటేష్ గత నాలుగు రోజుల క్రితం ఎంపిడివో సర్పంచ్ ప్రజాప్రతినిధుల తీవ్ర ఒత్తిడితో రైతు వేదికకు కరెంటు రాలేదని స్థంబం ఎక్కించి క్రిందపడి తీవ్ర గాయాలపాలై గత నాలుగు రోజులుగా ఉస్మానియా ఆసుపత్రిలో మూడు రోజుల క్రితం తన రెండు కాళ్ల ఇన్‌ఫెక్షన్ అయ్యాయని తొలగించారు. అయినా కూడా శనివారం తెల్లవారు జామున కోల్పోవడం జరిగింది. గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ భూక్య వెంకటేష్‌కి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 20లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని సంబంధిత అధికారులైన ఎంపిడివో పంచాయతీ కార్యదర్శి సర్పంచ్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తన కుటుంబానికి రెండు ఎకరాల భూమిని ఇవ్వాలని ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని తన నాలుగు సంవత్సరాలు చిన్న పిల్లలైనా ఇద్దరు పిల్లలకు తన కుటుంబానికి న్యాం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్, మండల నాయకులు, మహేందర్, మంజుల, వెంకన్న, కొమురమ్మ, వెంకటసాయిలు, ఎల్లయ్య, సుగుణమ్మ, దొమ్మటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**-రూ.40లక్షల వ్యయంతో నిర్మించనున్న**

**రెండు సబ్ సెంటర్‌లకు శంకుస్థాపన**

చిట్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రజారోగ్యంతో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, వైద్య సేవలను అందిస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. మండలంలోని ఒడితల, చిట్యాల మండలకేంద్రంలో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం ద్వారా మంజూరైన రూ.40లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రెండు సబ్ సెంటర్‌లను ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవలను విస్తృత పరిచి కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. గర్భిణీ నుండి మొదలుకొని ప్రసవం వరకు ప్రభుత్వం మాతా శిశు సంరక్షణ కోసం అనేక చర్యలు చేపట్టి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పెరిగాయని గుర్తు చేశారు. ప్రభుత్వ వైద్య సేవలను మరింత విస్తృత పరిచేందుకు సబ్ సెంటర్‌లను మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి దావు వినోద, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సర్పంచ్ పూర్ణచందర్ రావు, ఎంపిటీసీ కట్కూరి పద్మ-నరేందర్, సర్పంచ్‌లు పుట్టపాక మహేందర్, వైద్యురాలు మౌనిక, ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షుడు జంబుల తిరుపతి, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లీం సోదరులకు దుస్తుల పంపిణీ

చిట్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని అందుకుతండా సర్పంచ్ సిద్ధంకి భాస్కర్ ముస్లీం సోదరులకు దుస్తులు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమాన దృష్టితో చూస్తుందని తెలిపారు. ఈసందర్భంగా ముస్లీం సోదరులకు సర్పంచ్ భాస్కర్, గ్రామ పంచాయతీ పాలక మండలి శుభాకాంక్షలు తెలిపారు. వార్డు సభ్యులు రాజేందర్, మోహన్, ఎంపిటీసీ సుజాత-రాజు, గ్రామస్థులు నందు నాయక్, హలీం, చాంద్ పాషా, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ నియామకాల్లో 45మంది ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ పాల్టెక్ కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజ్ (కో ఎడ్యుకేషన్)లో నిర్వహించిన ప్రాంగణ నియామకాల కంప్యూటర్ బేస్డ్, వ్రాతపూర్వక ప్రాథమిక పరీక్షల్లో 112మంది ఇంజనీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారిలోనుంచి 45మంది విద్యార్థులు చివరి రౌండ్‌పరీక్షకు అర్హత సాధించినట్లు, వీరికి కోడింగ్, విషయ పరిజ్ఞానంపై పరీక్ష నిర్వహించి ఎంపిక ప్రక్రియ చేపడుతామని నిర్వాహకులు అగ్ని జొన్నలగడ్డ, కార్తిక్ కస్తూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల నుంచి డాక్టర్ వి.మహేందర్, వేణుగోపాల్‌రెడ్డితోపాటు ఒప్పంద అధ్యాపకులు ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు డాక్టర్ రమణబాబు, లక్ష్మణ్‌నాయక్, శ్రీలత, వాణి, రాజేశ్వరి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

పర్వతగిరి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో చోటుచేసుకుంఇ. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన నేలం సాయిలు(51) శనివారం ఉదయం సమయంలో కొప్పెల్లి దేవేందర్‌రావు మామిడితోటలో చెట్టుకు ఉరివేసుకొని మృతిచెందారు. నాలం సాయిలు ఇద్దరు భార్యలు ఇద్దరు కూడా మృతిచెందారు. ఇద్దరి భార్యలకు చెరొక కొడుకు వారు కూడా వారి వారి అమ్మవారి ఇంట్లోనే ఉంటున్నారు. ఇతను ఒంటరిగా గ్రామంలో జీవిస్తూ తన తల్లితో కలిసి ఉంటున్నాడు. ఈక్రమంలో అతను బాగ తాగుడుకు బానిసైనాడు. ఇదే క్రమంలో ఇతనికి పక్షవాతంతో అనారోగ్య కారణాల వల్ల కొన్ని రోజులు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నాడు. ఈ క్రమంలో ఇతన్ని చూసుకునే వారు లేక ఒంటరితనంతో బాదపడుతూ చెట్టుకు ఉరివేసుకొని మృతిచెందినట్లు తన తల్లి నాలం కౌసల్య ఫిర్యాదు మేరకు పర్వతగిరి ఎస్ఐ దేవేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అల్లా అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**-శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు**

**-రంజాన్ వేడుకల్లో పాల్గొన్న శ్రీనుబాబు**

కాటారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ముస్లీం సోదరులు ఈద్గాలు, మజీద్‌ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కాటారం మండలకేంద్రంలోని గారేపల్లి, ఇబ్రహీంపల్లి ఈద్గాల వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీం సోదరులతో కలిసి ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు రంజాన్ వేడుకల్లో పాలుపంచుకున్నారు. అల్లా అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు అజీజ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఆంగోతు సుగుణ, పాల్గొన్నారు.




## అటు లాలన..! ఇటు పాలన..!!

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఒకవైపు తల్లిగా బాధ్యతలు నిర్వహిస్తూ.. మరో పక్క తనను నమ్మిన గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే తపన ఈ చిత్రాలను చూస్తే కనిపిస్తుంది. ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ప్రజలకు సేవ చేయాలనే తపన, పట్టుదల కనిపిస్తుంది. తన కూతురుని లాలిస్తూ, పాలనా పరంగా సంతకాలు చేస్తూ బిజీగా ఉన్నారు. మరో పక్క దరఖాస్తులు ఇచ్చేందుకు





వచ్చిన వారి నుంచి చంకలో బిడ్డను పెట్టుకొని దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. మరో పక్కడ మండుటెండలో తన క్యాంపు కార్యాలయానికి వచ్చిన వారికి సేద తీర్చేందుకు మజ్జిగను తనే స్వయంగా పోసి ప్రజా మన్ననలు పొందుతున్నారు.

# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక తెలంగాణ

## - ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ముస్లిం సోదరులు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణ రాష్ట్రం ప్రతీగా నిలిచిందని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లెందులోని ఈద్గా వద్ద ప్రత్యేక నమాజు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు దోహద పడ్డాయని తెలిపారు. పేద ముస్లిం సోదరీమణుల వివాహానికి ప్రభుత్వం షాదీ ముబారక్ ద్వారా రూ.1,00,016 అందిస్తుందని, మైనారిటీ రుణాల ద్వారా యువతకు కూడా వారు



ఎంచుకున్న రంగంలో శిక్షణ ఇస్తుందని తెలిపారు. రంజాన్ మాసంలో నెల రోజులుగా కఠోరమైన దీక్ష చేపట్టి రంజాన్ పర్వదినం రోజున ఉపవాస దీక్షను విడిచి భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదరుందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగా రాజేందర్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి



వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, కమీషనర్ అంకుషావలి, బీఆర్ఎస్ నాయకులు పులిగండ్ల మాధవరావు, నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, సుధీర్‌తోత్లా, పరుచూరి వెంకటేశ్వరరావు, సయ్యద్ ఆజాం, ఘాజి, అబ్దుల్ నబి, ఎస్కే పాషా, మురలి, సనా రాజేష్, పర్రె శ్రీనివాస్, కుంట నవాబు, కటకం పద్మావతి, యలమద్ది రవి, మెరుగు కార్తీక్, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, పాలడుగు రాజశేఖర్, నెమలి నిఖిల్‌లు పాల్గొన్నారు.

## పార్లమెంటరీ పంథాను తిరస్కరించి విప్లవోద్యమ నిర్మాణం చేపట్టిన దినం

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

భారత దేశంలో 1925లో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందని, మరో రెండేళ్లలో శతజయంతి జరుపోవాల్సి ఉందని, దేశంలో కమ్యూనిస్టు పార్టీ కార్మిక, కర్షక, పీడిత వర్గ పొత్తిల్లో పెరిగిందని, పార్లమెంటరీ పంథాను తిరస్కరించి విప్లవోద్యమ నిర్మాణం చేపట్టిన దినంగా సీపీఐ ఎంఎల్ పార్టీ ఆవిర్భా దినోత్సవాన్ని, లెనినల్ 153వ జయంతిని ఇల్లెందులో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎల్లన్న విజ్ఞాన భవన్లో సీపీఐ ప్రజాపంథా పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా బుర్ర



వెంకన్న అధ్యక్షతన పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆవిష్కరించారు. అనంతరం నాయిని రాజు, మాచర్ల సత్యం, మధుసూదన్‌రెడ్డిల అధ్యక్షతన జరిగిన సదస్సులో రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, చంద్ర అనుణ, ముద్దా బిక్షలు మాట్లాడారు. 1964లో సీపీఎం ఏర్పడిందని, ఇది కూడా పార్లమెంటరీ పంథాకే తలవంచిందని, కేరళ, బెంగాల్ మార్గమే మా మార్గం అని ప్రకటించింది. 1969 రివిజనిజం మీద పార్లమెంటరీ పంథాకు వ్యతిరేకంగా విప్లవకారులు ఒక పార్టీగా సీపీఐ ఎంఎల్‌ను ఏర్పరచుకున్న రోజు అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గండి యాదన్న, జాటోత్ కృష్ణ, ఈసం శంకర్, వాంకుడోత్ అజయ్, పూనెం కుమార్, కొమరం శాంతయ్య, డీవీబీ చారి, కిరణ్, శ్రీరామ్ కోటయ్య, అజ్మిర బిచ్చా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీపీఐ ఎంఎల్ ఆవిర్భావ దినోత్సవం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**

సీపీఐ ఎంఎల్ ఆవిర్భావ దినోత్సవం, ప్రపంచ మార్క్సిస్ట్ మహోపాధ్యాఉడు లెనిన్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఇల్లెందు న్యూడెమోక్రసీ కార్యాలయం వద్ద ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాలకుల నాగేశ్వరరావు, స్టేషన్ బస్తీలో పట్టణ కార్యదర్శి కొక్కు సారంగపాణి, సత్యనారాయణపురంలో గ్రామకార్యదర్శి రసాల లింగంలు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కొక్కు సారంగపాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ 1969 ఏప్రిల్ 22న లెనిన్ జయంతి సందర్భంగా రివిజనిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ పార్లమెంటరీ పంథాను తిరస్కరించి భారత పీడిత ప్రజల విముక్తిని దీర్ఘకాలిక సాయుధ పోరాట పంథానే సరైనమార్గమని భారత విప్లవకారులు సీపీఐ ఎంఎల్ పార్టీని స్థాపించారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖ్యంగా దున్నేవానికి భూమి లక్ష్యంగా భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి లక్షలాది ఎకరాల భూములను, పోడు భూములను పేద ప్రజలకు ఆధించి పెట్టిందని అన్నారు. ఈ క్రమంలో నాటిబత్తుల వెంకటేశ్వరరావు మొదలుకొని నిన్నటి పూనెం లింగన్న వరకు అనేక మంది కమ్యూనిస్టు విప్లవ యోధులు బూటకపు ఎన్‌కౌంటర్లలో వేలాది మంది



విప్లవకారులు ప్రాణాలను బలిదానం చేశారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తోడేటి నాగేశ్వరరావు, గూళ్ల సైదయ్య, కొరస రమేష్, రామిశెట్టి నరసింహారావు, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఇరుప రాజేష్, తేజావత్ లాలు, ఎల్ ధనుంజయ్, గంగారపు కోటయ్య, బానోత్ దేవుల, ఎన్.గోపయ్య, ఎన్నం నరసయ్య, మోరె వెంకటేశ్వర్లు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యనికి ప్రతీకలే పండుగలు

**టేకులపల్లి,ప్రభాతవార్త:**

విభిన్న సంస్కృతి సాంప్రదాయాలు కలిగిన భారతవనిలో దివించేమనమంతఒకటేనని చెప్పుకు నేందుకు సూచికలే పండుగలు అని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అనానరు. రంజాన్ పర్యదినాన్ని పురష్కరించుకోని పలువురు ముస్లిం లందరికి ఆమే రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని కొందరు ముస్లిం సోదరుల ఇండ్లలోకి వెళ్లి వారికి ఆత్మీయ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హిందువుల పండుగలకి ముస్లింలు, ముస్లింల పండుగకి హిందువులు ఒకరికొక్కరు ఆత్మీయతతో శుభా కాంక్షలు తెలుపు కోవడం భారతీయ సంస్కృతికి సంప్రదాయాలకు



సూచికలు అనానరు. ఆమే వెంట ఎంపీపీ భూక్య రాధ, బీఆర్ఎస్‌నాయకులు, పాల్గొన్నారు.

## ఈ నెల 25న ఉచిత కంటి వైద్యశిబిరం

**గుండాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

ఈ నెల 25న మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో ఉచిత కంటి వైద్యశిభిరం ఏర్పాటు చేయనున్నట్లు నవ చైతన్య యువజన సంఘం సభ్యులు యస్‌కె ఆజాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో పువ్వాడ ఫౌండేషన్ వారి సహకారంతో మమత మెడికల్ కాలేజి, సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్ వైద్యనిపుణులచే ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అన్ని రకాల కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించడంతోపాటు అవసనమైన వారికి ఆపరేషన్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆపరేషన్‌కై ఇక్కడి నుండి బస్సు సౌకర్యం ఉందని ఎలాంటి ఇబ్బందులకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కన్నుల పండగగా రంజాన్ వేడుకలు



**గుండాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

గత నెల రోజులుగా అత్యంత భక్తి శ్రద్దలతో ఉపవాసదీక్షలు చేపట్టి ముస్లిం సోదరులు రంజాన్ పండుగను శనివారం కన్నుల పండగగా నిర్వహించారు. మండల కేంద్రంలోపాటు కాచనపల్లి మసీదులలో పండగను పునస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు ( ఈద్గా) నిర్వహించారు. ఈ సందర్భంగా వారి మతగురువులు రంజాన్ పండగ విషిష్టతను వివరించారు. అనంతరం ఒకరినొకరు అలయ్ బలయ్ తీసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గుండాల, కాచనపల్లి మసీదు కమిటి సభ్యులు అజ్‌గర్, యాకూబ్, సాబీర్, అబ్దుల్ నభీ, అజ్జు, జావిద్, ఇస్రార్, సమీర్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ పోరాటమే మార్గం

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

సమసమజ స్థాపనకు విప్లవ పోరాట బాటలో ముందుకు సాగాడమే సరైన పరిష్కారమని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి నాయకులు ఊక్లా అన్నారు. శనివారం టేకులపల్లి బస్టాండ్ సెంటర్‌లోని కాచనలపల్లి అమరవీరుల స్తూపం వద్ద సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి 54వ ఆవిర్భావ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల కోసం సీపీఐ ఎంఎల్ న్యూమోక్రసి పార్టీ ఎర్పడిందని,ఆనాటి నుండి నేటి వరకు కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసి మండల నాయకులు భూక్య హర్జ్యానాయక్, నోముల భానుచందర్, తోటకూరి సతీష్‌కుమార్, చాంప్లనాయక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధైర్య పండకండి అండగా ఉంటాం..

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన చుక్కాలబోడు పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ భూక్య వెంకటేష్ కుటుంబాన్ని శనివారం ఇ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పరామర్శించారు. ప్రమాదంలో మల్టీ పర్పస్ వర్కర్ మృతి చెందటం ఎంతో విచారకమని సంఘటనపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మృతుని కుటుంబానికి బారాస ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని కుటుంబ సభ్యులు ఆధైర్య పడకుండా భవిష్యత్తును కొనసాగించాలని ఆపద సమయం వస్తే ఎ సమయంలోనైనా తమను సంప్రదించవచ్చునని ఆమే తెలిపారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వంన నుండి సహయ సకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య రాథ, బీఆర్ఎస్ మండల అద్యక్షకార్యదర్శులు ప్రసాద్, బోడ బాలునాయక్, జిల్లా నాయకులు బానోత్ రామనాయక్, కిషన్‌నాయక్, పరామర్శించారు.

# గ్రామదీపికల సమస్యలు పరిష్కరించాలి



**పసిబిడ్డలతో మండుటెండల్లో నిరసన**

*దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త :*

న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తీర్చాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామదీపికలు చేపట్టిన నిరసన దీక్ష నేటికి 7వ రోజుకి చేరుకుంది.ఎర్రని ఎండల్లో పసిబిడ్డల తల్లులు తమకు న్యాయం జరుగుతుందని,రాబోయే కాలంలో తమ వేతనాలు పెరుగుతాయని గంపెడు ఆశతో మండుటెండల్లో టెంట్‌ల క్రింద కూర్చుని నినాదాలు చేస్తున్నారు. వారిపై ప్రభుత్వ అధికారులు దృష్టి పెట్టడం లేదని, ఆడబిడ్డలు రోడ్డెక్కి నిరసన చేపడితే మందలించే పెద్దదిక్కు మండలంలో లేకుండా పోయారని నిరాశకు గురవుతున్నారు. శనివారం అటుగా వెళుతున్న పొంగులేటి ముఖ్య అనుచరుడు, అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ గ్రామదీపికలను చూసి వెంటనే ఆగి వారికి మద్దతు తెలిపారు. గ్రామదీపికలు ఎందుకు నిరసన చేస్తున్నారనే విషయాన్ని బాదితుల నుండి తెలుసుకున్నారు. సక్రమంగా జీతాలు రావడంలేదని, నెలకు ప్రస్తుతం 3900 రూపాయలతో ఇందిరా క్రాంతి పథం లో వెట్టిచాకిరికి బానిసలవుతున్నామని అన్నారు. శ్రమకు తగ్గ ప్రతిఫలం లేదని, రోజుకి 24 గంటలు పని చేయిస్తున్నారని వాపోయారు. పైగా వీరిపై సెర్ఫ్ ఉద్యోగుల అజమాయిషీ భాదాకరంగా ఉందని విలపించారు. రికార్డు వర్క్‌ల నుండి బ్యాంకులలో డ్వాక్రా మహిళలకు ఋణాలు ఇప్పించడం తిరిగి వాటిని సకాలంలో సక్రమంగా బ్యాంకులకు చెల్లించేలా డ్వాక్రా మహిళలను చైతన్యవంతులను చేయడం, వాటి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ యాప్ ద్వారా అప్‌లోడ్ చేయడం వంటి విధులు ఉన్నాయని అన్నారు. అందుకే శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని, వేతనచట్టం ప్రకారం నెలకు 26వేలు అందించాలని, పనిభారం తగ్గించాలని, సక్రమంగా ప్రతినెల తమ బ్యాంకు ఖాతాల్లోకి జమచేయాలని డిమాండ్ చేశారు. వీటి గురించి తెలుసుకున్న జారె రాబోయే కాలంలో మంచి రోజులు వస్తాయన్నారు. గ్రామదీపికలను అన్నివిదాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జారె వెంట నాయకులు సాయిల నర్సింహారావు, పర్వతనేని ప్రసాద్, రొయ్యల కుమార్, పాషా, చింతలచెర్వు వెంకటేశ్వరరావు,పసుమర్తి పెద్దబాబు,సుగసాని శ్రీధర్‌బాబు,చక్రాల మల్లేశ్వరరావు,జెట్టి వెంకట్, చిన్నశెట్టి మధు, గ్రామదీపికలు లక్ష్మీరాజ్యం,కమల,హైమావతి,నాగమణి,ధనలక్ష్మీ ,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ తృతీయ సందర్భంగా మజ్జిగ పంపిణీ



*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

అక్షయ తృతీయ పురస్కరించుకొని అశ్వారావుపేట వాసవిక్లబ్, ఆర్యవైశ్య సంఘంల ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని విఘ్నేశ్వర ఆలయం ఎదురుగా శీమకుర్తి జితేంద్ర(విజయసాయి సెల్ వరల్డ్) వద్ద ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు. వేసవి తీవ్రత పెరిగిన నేపథ్యంలో బాటసారులకు ఉపయోగ పడే విధంగా మజ్జిగ అందజేశారు. ఈ కార్యక్రమంలో భోగవల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సర్పంచ్‌కు నల్లబాడు వాసుల వినతి



*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామ పంచాయతీ పరిదిలోని నల్లబాడు, కొత్తూరు గ్రామాలకు చెందిన ప్రజలు శనివారం పంచాయతీ సర్పంచ్ సాధు జ్యోత్స్నబాయికి వినతిపత్రం అందజేశారు. అక్కడ 20 సంవత్సరాలుగా 30 కుటుంబాల వారు నివశిస్తుండగా వారికి కరెంట్, మంచినీళ్ళు లేక కిలోమీటర్ నడిచి వెళ్ళి నీళ్ల తెచ్చుకోవాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో కరెంట్, మంచినీటి సౌకర్యం, నడవడానికి సిసి రోడ్డు తదితర సమస్యలను తెలియజేశారు. కాగా ఈ విషయంపై స్పందించిన సర్పంచ్ తాను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్తానని అన్నారు.

## 24న నిరుద్యోగ నిరసన ర్యాలీ

*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

ఈనెల 24న ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి పేర్కొన్నారు. శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు తుమ్మా రాంబాబు ఇంటివద్ద జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య ఆదేశాలతో 24వ తేదీ సాయంత్రం 4గంటలకు ఖమ్మం పట్టణంలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీకి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జుజ్జూరు దుర్గారావు, ఉప్పుల రాజశేఖర్, శిరీష, కొప్పుల శ్రీను, జగన్, ఆకుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిప్రపక్తులతో రంజాన్



*అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లిం సోదరులు ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్నేహితులకు, బంధువులకు గృహాలకు పిలిపించుకొని సేమియాలు పంచి వారితో పండుగను పంచుకోవడం జరిగింది.

దమ్మపేట మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని భక్తిప్రపక్తులతో జరుపుకున్నారు. ఈ క్రమంలో ముస్లిం సోదరులు శనివారం మసీదులకు చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు(ఈదుల్ ఫీతర్ నమాజ్)ను చేశారు. అల్లాహ్ కరుణతో ఈ ఏడాది ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాస ఉపవాసాలు నిష్టగా పాటిస్తూ అందరూ సంతోషంగా ఆనందంగా నమాజ్‌ను పాటించామని ముస్లిం సోదరులు తెలిపారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయం నుండే ముస్లింలు ఇంటివద్ద ప్రత్యేకంగా తయారు చేసిన సేమియాను బంధువులు, స్నేహితులకు పంచిపెట్టి పండుగను ఉల్లాసంగా జరుపుకున్నారు.

## ఈద్గా నిర్మాణం కొరకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గుమ్మడవల్లి కొత్తూరు ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి చేతుల మీదుగా రంజాన్ తోఫా అందజేశారు. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసి ఈద్గా నిర్మాణం కొరకు రూ.25వేలను ఏర్పాటు చేశారు. అనంతరం మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అందరూ కలిసి మెలిసి అల్లా దీవెనలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి ఎంతో కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, సర్పంచ్ కొడిమి సీత, చిమడబోయిన వెంకటేశ్వరావు, పుట్ట సత్యనారాయణ, సాయిల సత్యం, సదర్ ఇబ్రహీం, ఖాదర్, అమీర్, ఉస్మాన్, రెహమాన్, జమీర్, ఆఫ్రీద్ పాల్గొన్నారు.




## నిరుద్యోగ దీక్షను జయప్రదం చేయండి



*దమ్మపేట రూరల్ ,ఏప్రియల్ 22 ప్రభాతవార్త :*

ఈనెల 24 న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మంలో జరుపతలపెట్టిన నిరుద్యోగ దీక్షను కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాల టిపిసిసి కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు శనివారం ఓ ప్రకటనలో కోరారు. పిసిసి చీఫ్,అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఈ సభకు ముఖ్యఅతిధులుగా విచ్చేయనున్నారు. అశ్వారావుపేట నియోజక వర్గం నుండి భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొని జయప్రధం చేయాలని కోరారు.

## మందలపల్లిలో పాస్టర్‌ల ఎన్‌సిసి సమావేశం



*దమ్మపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మందలపల్లి బైబిల్ మిషన్ మందిరంలో మండలంలోని క్రైస్తవ మత బోధకులు(పాస్టర్)లు మండల స్థాయి ఎన్‌సిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్‌సిసి రాష్ట్ర అధ్యక్షుడు అయిల అలవల కరుణాకర్ మాట్లాడుతూ క్రైస్తవులు అందరూ ఐక్యంగా ఉండాలని, గ్రామం, జిల్లా, రాష్ట్రం, దేశం క్షేమంగా ఉండాలని, అధికారులు క్షేమంగా ఉండాలని ప్రార్థనలు చేయాలన్నారు. క్రైస్తవులకు సమాదుల దొడ్డి, కమ్యునిటి హాల్ లేక ఇబ్బంది పడుతున్నారని కావున ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి అందరూ తీసుకువెళ్ళాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బైబిల్ వింగ్ ఉపాధ్యక్షులు నిరీక్షణ రావు, జేమ్స్, సిహెచ్ దేవయ్య, కిరణ్‌కుమార్, శ్యామ్‌బాబు, చంద్రం, కిషోర్, ప్రసాద్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనేతరులను ఎస్టీ జాబితాలో కలుపుతూ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలి



*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 22 ప్రబాతవార్త:*

గిరిజనేతరులను ఎస్టీ జాబితాలో కలుపుతూ తెలంగాణ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆదివాసీ సేన నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కేశప్పగూడెం గ్రామంలో జరిగిన సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి సోందెం సుమన్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ అసెంబ్లీలో గిరిజనేతర 11 కులాలను ఎస్టీ జాబితాలో కలుపుతూ చేసిన తీర్మానం చట్టబద్ధమైంది కాదని దానిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమౌతామని వారు హెచ్చరించారు. ఇదే క్రమంలో ఈనెల 29,30 తేదీలలో జరిగే ఆదివాసీ సేన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాటి నరేష్, చీమల అర్జున్, శివతేజ, చిత్రబాబు, శ్రీను, కాంతారావు, అంజమ్మ, అన్నపూర్ణ, రమణ, రాజేశ్వరి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల ఆత్మగౌరవ పోరాటానికి తరలిరండి

**-నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి**

**-రామ్మూర్తి నాయక్**



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 22*

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు జరుగుతున్న అన్యాయంపై ఈ నెల 24ఖమ్మంలో జరిగే నిరుద్యోగ ర్యాలీని విజయవంతం చేయాలని టిపిసిసి సభ్యులు వైరా నియోజకవర గ నాయకులు దరావత్ రామ్మూర్తినాయక్ అన్నారు. కారేపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహించటంతోపాటు బహిరంగ సబ ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. కెసిఆర్ పాలనలో నిరుద్యోగులకు ఏ మాత్రం న్యాయం జరగలేదని, నిరుద్యోగుల బ్రతుకులతో, వారి ప్రాణాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని విమర్శించారు. నిరుద్యోగ నిరసన ర్యాలీకి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు బారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సంవత్సరాల తరబడి శిక్షణ తీసుకుని గ్రూపు పరీక్షలు రాసిన నిరుద్యోగులకు కెసిఆర్‌ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పేపర్ లీక్ అవడంతో నిరుద్యోగుల ఆశలు అడియాసలయ్యాయన్నారు. పరీక్షల రద్దు ప్రభుత్వం తప్పిదం కాబట్టి ఒక్కో నిరుద్యోగికి లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేసారు తెలంగాణ ఏర్పాటు కేవలం నీళ్ల నిదులు, నియామకాల కోసమేనని, ఇవ్వన్నీ కెసిఆర్ తుంగలో తొక్కారని ఆరోపించారు. ఎన్నికల హామీలో నిరుద్యోగ భృతి ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్ నించారు. వైరా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి కార్యకర్త తరలిరావాలని కోరారు ఈ సమావేశంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల,పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, మజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, పోలగాని శ్రీనివాసరావు, ఈసాల ఛాయాదేవి, అజ్మీర నారాయణ, పురం గోవర్దన్, శివాజీ, పిల్లలమర్రి లక్ష్మణ్, పి కోటేశ్, బూక్యా బాలు,రాములునాయక్, ఈసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలలో మమేకమైన న్యూడెమోక్రసీ




*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 22*

ప్రజా ఉద్యమాలలో మమేకమై సమస్యల సాధనకోసం న్యూడెమోక్రసీ పోరాడుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. సింగరేణి మండలం పేరుపల్లిలో అమరులైన బిక్కుమియా, హన్మంతరావు పెదబోయిన వెంకన్న, బోళ్ల లింగన్న, రాములు గురుస్వామి స్థూపాలపై పార్టీ 54వ దినోత్సవం సందర్భంగా జెండాలను ఎగురువేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దున్నేవానికి భూమి కావాలని, సమసమాజ స్థాపన ధ్యేయంగా 1969 ఏప్రియల్ 22న పార్టీ ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 25 లక్షల ఎకరాలు పోడు భూములను సాగుచేయిస్తూ అనేక నిర్బంధాలను ఎన్‌కౌంటర్‌లను పార్టీ ఎదుర్కోందని అన్నారు. ఈ పోరులో 15వేల మంది అమరులయ్యారని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాలలో పోడు భూములకు పట్టాలివ్వకపోతే మరో పోరుకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు ఈ కార య్రక్రమంలో కంచర్ల శ్రీనివాసరెడ్డి, కోయిల శ్రీనివాస్, వై జానకి, బి వీరు, ఆలెం గురవయ య్, చంద్రయ్య, వెంకన్న, యర్రయ య్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అనాధలకు భోజనం ప్యాకెట్లు అందజేత

*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 22*

వైరా ఎంఎల్‌ఏ రాములునాయక్ కోడలు శ్రీశిప్రా శ్రీవాత్సవ పుట్టినరోజు సందర్బంగా అనాధలకు బిర్యానీ ప్యాకెట్లు, రొట్టెలు పండ్లను జీవన్‌లాల్ యువసేన నాయకులు అందజేసారు. ఈ కార్యక్రమంలో

## కొనసాగుతున్న ఐకేపీ-వీఓఏ నిరవధిక సమ్మె



*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

రాష్ట్రవ్యాప్తంగా ఐకేపీ-విఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె బూర్గంపహాడ్‌లో శనివారంకి 6 రోజులు పూర్తి చేసుకుంది. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, స్పెర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ వారు చేపట్టిన సమ్మె మొక్కవోని దీక్షతో చెవిలో పువ్వులు ధరించి కొనసాగిస్తున్నారు. బూర్గంపహాడ్ పట్టణ కేంద్రంలో విఓఏల సమ్మెకు మండల అంగన్వాడీ టీచర్లు, దిశా ఫౌండేషన్ సభ్యులు కందుల సుజాత, తెలుగుదేశం పార్టీ పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ మాధవీలత, ఎం.శ్రీనివాసరావు మద్దతు తెలిపి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇంకా జరిలం చేస్తే ప్రభుత్వానికి మంచిది కాదని హితవు పలికారు. ఐకేపీ విఓఏల జిల్లా కమిటీ సభ్యులు శ్రీలక్ష్మి, మాధవిలత, పోషమ్మ, సిఐటియు మండల కన్వీనర్ బర్ల తిరుపతయ్య భవిష్యత్ కార్చారణ తెలియజేస్తూ 24 నుండి మే 3 వరకు వివిధ రూపాలలో నిరసన తెలియజేస్తామని అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే మే 3వ తేదీన కలక్టరేట్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు. సమ్మె శిబిరంలో విఓఏలు గండి వీరస్వామి, రమచందర్, రహేశ్వరి, వసంత, సుధారాణి, వెంకటలక్ష్మి, దుర్గ, రమాదేవి, ధనలక్ష్మి, భారతి, సౌజన్య, పాపరావు, సుమలత 51 మంది పాల్గొన్నారు.

## లెనిన్ 153వ జయంతి

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

విప్లవోద్యమ నాయకుడు లెనిన్ 153వ జయంతిని సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించడం జరిగింది. మండలంలోని నందిపాడు గ్రామంలో ధర్ముల శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ప్రజాపంథా నాయకులు గోకినేపల్లి ప్రభాకర్, కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజులు మాట్లాడుతూ మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ రష్యన్ బోల్షివిక్ నిర్మాతగా, విప్లవ సారధిగా, మార్క్సిజాన్ని సామ్రాజ్యవాద యుగానికి వర్తింపచేసి కార్మిక ఉద్యమ సారధిగా సైద్ధాంతిక భూమికను జోడించిన మహనీయుడని అన్నారు. ఆయన ఆశయ సాదనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలనా న్నరు. ఈ కార్యక్రమంలో బాడిస లక్ష్మణరావు, కుంజ అర్జున్, కంగాల గోవిందరావు, కారం మల్లేష్, రాజు, కాన్నరావు, రాజులు తదితరులు పాల్గొన్నారు.

## కెప్టెన్ బంజరలో రంజాన్ వేడుకలు

*కామేపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

కెప్టెన్ బంజర గ్రామంలో రంజాన్ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. అహ్మదీయ ముస్లీం జమాత్ ధర్మ గురువు షేక్ ముస్తాఫా మజీద్‌లో నమాజ్‌కు హాజరైన వారికి రంజాన్ విశిష్టతను వివరించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు బీదలకు సహాయ సహకారాలు కూడా అందించారు.అనంతరం ప్రజలకు సేమ్యాలను పంపిణీ చేశారు. వేడుకలలో జిల్లా అధ్యక్షులు షేక్ హుస్సేన్, షేక్ నాగుల్‌మీరా, షక్ ముస్తఫా, ఆసియా పర్వీన్,ఖరీం, మౌలానా,సయ్యద్ భాష, బాబు, అలీ, షేక్ బిజాన్‌బి, పాల్గొన్నారు




## ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 22*

రంజాన్ పండుగను పురస్కరించుకుని శనివారం ముస్లిం సోదరులు వివిధ గ్రామాలలో మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు రంజాన్‌మాస ప్రారంభం నుండి 30రోజుల పాటు ఉపవాసదీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులు మండలంలోని గాజుల తండా, పేరుపల్లి, మాదారం, చీమలపాడు తదితర ప్రాంతాలలో ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు. మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గౌస్ పాషా ఇంటికి మండల బిఆర్ఎస్ నేతలు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ముత్యాల సత్యనారాయణ, దేగల ఉపేందర్, బానోతు కోటి, తొగర శ్రీను, రఘు, మర్స కట్ల రోశయ్య, గౌస్ పాషా కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ఈద్గాలో ప్రత్యేక ప్రార్దనలు



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 22*

కారేపల్లిలో గల ఈద్గా వద్ద జమా మసీదుకమిటి అధ్యక్షులు ఎస్ కె గౌసుద్దీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు ఈ సందర్బంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ పేద ధనిక తారాతమ్యం లేకుండా ముస్లిం కుటుంబాలు ఎంతో సంతోషంగా రంజాన్ పండుగను నిర్వహించుకుంటున్నారన్నారు. అల్లా ఆశీర్వాదంతో సుఖసంతోషాలతో చిరకాలం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, కారేపల్లి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ పి రామారావు, సొసైటీ డైరక్టర్ మర్స కట్ల రోశయ్య, దేగల ఉపేందర్, అజ్మీర వీరన్న, చెవుల చందు, వాంకుడోతు నరేష్, ఎర్రబెల్లి రఘు,బానోతుకోటి, గుగులోతు హారు, మండల బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, భూక్యా రాంకిషోర్ నాయక్, బానోతు వీరన్న (చక్రం), ఆంగోతు మత్రు, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో వార్షికోత్సవాలు



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 22*

కారేపల్లిలో గల సాయిబాబా ఆలయంలో మూడు రోజులు పాటు జరగనున్న 24వ వార్షికోత్సవం శనివారం ప్రారంభమయ్యాయి. సాయిబాబా భక్తమండలి ఆధ్వర్యంలో మామిడితోరణాలు అలంకరించిన భక్తులు గ్రామంలోగల వెంకటేశ్వరస్వామి, ఆంజనేయ స్వామి, ముత్యాలమ్మతల్లి, శివాలయం, పెద్దమ్మతల్లి ఆలయాలతో పాటు బొడ్రాయివద్ద మామిడి తోరణాలు అలంకరించి ఉత్సవాలకు దేవతలను ఆహ్వానించారు. ఆలయపూజారి నాగసాయి శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అంకురారోహణ, పంచగవ్య ప్రాశన, అఖండ దీపస్థాపన, అగ్ని ప్రతిష్టాపన, మండప హోమాలు, నిర్వహించారు ఈ కార్యక్రమంలో సాయిబాబా భక్తమండలి సభ్యులు భారీ సంఖ్యలో హాజరై తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

## దర్గా వద్ద ఈదుల్‌ఫితర్ ప్రత్యేక ప్రార్థనలు



కల్లూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ఈదుల్‌ఫితర్‌ను పురస్కరించుకుని కల్లూరులో ఈద్గా వద్ద శనివారం ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ముస్లిం సోదరును కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాహ్ సూచించిన మార్గాన్ని జీవితాంతం కొనసాగించాలని సూచించారు. మనం చేసే కార్యక్రమాల్లో అడుగడుగునా అల్లాహ్ తోడుండాలని కోరాలన్నారు. జీవితాంతం ఉత్తమ మార్గంలో పయనించేందుకు ఆయన నుంచి శక్తిని కోరుకుందామని ఎమ్మెల్యే సండ్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటి సభ్యులు, ముస్లిం మత పెద్దలు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ళు ప్రారంభం



కల్లూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర శివాలయం, బత్తులపల్లి, లక్ష్మీపురం, కొర్లగూడెం గ్రామాలలో గత 20 రోజులుగా ప్రారంభించి కొనుగోళ్ళు నిలిచిపోవడంతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కలెక్టర్ విపి. గౌతమ్, జేసి మధుసూదన్ ఆదేశాలతో జేసి మధుసూదన్ శనివారం దగ్గరుండి లారీ లోడింగ్ చేపిస్తున్నారు. విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం నుంచి మండలంలో 24 కొనుగోలు కేంద్రాలు జిల్లాలో 234 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, రైతుల వద్ద ఉన్న ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు. ఏ గ్రేడ్ రూ. 2,060/-లు, బి గ్రేడ్ రూ. 2,040/- ప్రభుత్వ ధర కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు, దళారుల పాలు కాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, మార్కెటింగ్ అధికారి దర్గయ్య, ఏపిఎం వెంకట రామారావు, సొసైటి మాజీ అధ్యక్షులు పెద్దబోయిన మల్లేశ్వరరావు, పెద్దబోయిన నారాయణరావు, కాగిత శ్రీనివాసరావు, నరసింహారావు, రైతులు పాల్గొన్నారు.

## పెనుబల్లి ఈద్గా వద్ద రంజాన్ ప్రార్ధనలు

పెనుబల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మస్‌జిద్ సదర్ షేక్ యాకూబ్ ఆధ్వర్యంలో శనివారం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మండల పరిధిలోని తాళ్ళపెంట, కె.డబ్బ్యూ చౌడారం, లింగగూడెం గ్రామాల నుంచి ముస్లిం సోదరులు ఈ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పెనుబల్లి మసీద్ కమిటి సభ్యులు చాంద్‌సాహెబ్, ముదాం హుస్సేన్, ముస్తఫా, ఎస్‌కె. బాజి, గౌస్, అబ్దుల్ సలాం, బాజిదా, ఖాజా మొహిద్దీన్, ఖాజా మస్తాన్, భాషా, షేక్ మీరా, అబ్బాస్, సుభాని, అహ్మద్, యండి. ఈసుబ్, సయ్యద్ జానిపాష, కరీముల్లా, ఖుదావలి తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

తల్లాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



ఈ నెల 24న ఖమ్మంలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీను విజయవంతం చేయాలని తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గెలిచిన తరువాత లక్షల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసారన్నారు. నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. నిరుద్యోగ ర్యాలీలో నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## తల్లాడలో ఘనంగా రంజాన్ వేడుకలు

తల్లాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

రంజాన్ వేడుకలను తల్లాడలో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. తల్లాడ, మల్లారం, అన్నారుగూడెం, బిల్లుపాడు, కొత్త వెంకటగిరి, నూతనకల్, కుర్నవల్లి, కలకొడిమ, రంగం బంజర్ తదితర గ్రామాల్లోని ఈద్గాల్లో, మసీద్‌లో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని ఈదుల్‌ఫితర్ ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:

రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోగల ఈద్గా వద్ద ముస్లీం మత పెద్దల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ ముస్లీం సోదర, సోదరీమణులకు ' ఈద్ ముబారక్ ' తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని ముస్లీం సోదరులంతా ఎంతో పవిత్ర మాసంగా జరుపుకోవడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. ముస్లీంల సంక్షేమం కోసం సత్తుపల్లి నియోజకవర్గంలోని మున్సిపాలిటీ పరిధిలో రూ. కోట్లతో మరియు వేంసూరు మండల కేంద్రంలో రూ. 75 లక్షలతో షాదీ ఖానాలను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ రంజాన్ పర్వదినం రోజున అల్లా ఆశిస్సులు మీకు మరియు కుటుంబ సభ్యులందరికీ ఉండాలని, ప్రజలందరూ శాంతి, సమాధానాలతో, మరియు సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆ అల్లాను ప్రార్ధించారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



సత్తుపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:

రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వార్డు కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలీ వార్డులో పలువురికి సేమ్యాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై పలువురికి సేమ్యాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె. రఫీ, కౌన్సిలర్ మహ్మద్ సలీమాఖాతూన్ గఫర్, సలీమ్‌లు ఎమ్మెల్యే సండ్రవెంకట వీరయ్యను వారి స్వగృహాలకు ఆహ్వానించగా వారి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు,బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి అంకం రాజు, యూత్ అధ్యక్షులు వల్లబనేని పవన్, తదితరులు పాల్గొన్నారు.




## నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయండి



పెనుబల్లి రూరల్, ఏప్రిల్ 22,ప్రభాతవార్త:

ఈనెల 24న ఖమ్మంలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీకి తెలంగాణ పిసిసి ఛీఫ్ రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని, నిరుద్యోగులు, విద్యార్థులు,ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు చెలికాని రాజబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వడ్ల మూడి కృష్ణయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మనోహర్‌నాయుడు, బెల్లంకొండ సీతారాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొర్రా రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు బొర్రా బాబు, జిల్లెల నర్సింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దేవుడు వరం ఇచ్చినా పూజారి ఇవ్వనివ్వడంలేదు ...?




పెనుబల్లి రూరల్, ఏప్రిల్ 22,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాత్సల్య పథకం ద్వారా తల్లి, లేదా తండ్రి లేని విద్యార్థినీ, విద్యార్థులకు నెలకు రూ. 4 వేలు వచ్చే విధంగా పథకం ప్రవేశ పెట్టడం జరిగింది. దీనికి సంవత్సరం ఆదాయం రూ. 70 వేలు ఉండాలని నిబంధన ఉండగా, ఒక విద్యార్థి తల్లికి రూ. 70 వేలు ఆదాయం ఉందని తహసీల్దార్ రమాదేవి ఆదాయ ధృవీకరణ పత్రం ఇవ్వడం జరిగింది. ఆమె కూతురికి రూ. 85 వేలు ఉన్నట్లు ఆదాయ ధృవీకరణ పత్రం ఇవ్వడం వల్ల లబ్దిదారులకు అవకాశం లేకుండా పోయిందని సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ఆరోపించారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తహసీల్దార్ వల్ల మండలంలో తల్లి, తండ్రి లేని విద్యార్థులు ఎంతో మంది ఈ పథకం మంజూరు కాక విద్యార్థులు నష్టపోతున్నారని, విద్యార్థులను, తల్లిదండ్రుల స్థిరాస్తులను పరిశీలించి రూ. 70 వేలు లోపు ఆదాయం ధృవీకరణ ఇస్తే నిరుపేద విద్యార్థులకు వాత్సల్య పథకం ద్వారా లబ్ధిపొందే అవకాశం ఉందని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మామిళ్ల వెంకటేశ్వర్లు, సింగిశాల ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం

పెనుబల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



బ్రెయిన్ ట్యూమర్‌తో బాధప డుతున్న చిన్నారి వైద్యానికి మరో దాత రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామానికి చెందిన 9 ఏళ్ళ చిన్నారి క్రిస్టోఫర్ బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడు తుండటంతో చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేస్తుండటంతో విషయం తెలుసుకున్న ఖమ్మంలో నివాసముంటున్న ఫార్మా కంపెనీలో డివిజనల్ మేనేజర్‌గా పనిచేస్తున్న షేక్ ఉద్దండు సాహెబ్ రూ. 10 వేలు బాలుడి తండ్రి సానిక చెన్నారావుకు అందజేశారు. చిన్నారి చికిత్స మరి కొంత మంది దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని ఉద్దండు సాహెబ్ కోరారు.

# 41 మంది మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

*నేలకొండపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

ఇటీవల వివిధ కారణలాలతో నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాలలో మృతి చెందిన 41 మంది మృతులను పురస్కరించుకుని మృతుల కుటుంబాలను శుక్ర,శనివారాలలో పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సతీమణి కందాళ విజయమ్మ పరామర్శించారు. మృతుల కుటంబాలకు గాను ఒక్కో కుటంబానికి రూ.10వేలు చొప్పు ఆర్దిక సహయం అందచేసారు. మూటాపురం, శంకరగిరితండా, చెన్నారం, సుర్దేపల్లి పైనంపల్లి, నేలకొండపల్లి, అనాసాగరం, గువ్వలగూడెం, ఆరెగూడెం, కొరట్లగూడెం గ్రామాలలోని మృతుల కుటుంబాలను ఆమె కల్సి ఓదార్చి, ఆర్దిక సహయం అందచేసారు. అంతకు ముందు రోజున కొత్తకొత్తూరు, నాచేపలి ్ల, కొంగర, అప్పలనర్సింహపురం, రాయగూడెం, బుద్దారం, చెరువుమాధారం, రాజారామ్‌పేట, అజయ్‌తండా, బైరవునిపల్లి, మంద్రాజుపల్లి గ్రామాలలోని మృతుల కుటంబాలను ఆమె కల్సి ఓదార్చి, ఆర్దిక సహయంను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా



రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి నెల్లూరి లీలాప్రసాదు, పైనంపలి ్ల, నేలకొండపల్లి,

నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి,ఎంపిటిసి మెంబర్‌లు శీలం వెంకటలక్ష్మి, కనమర్లపూడి పుష్పలత, మేళ్ళచెరువు అరుణ, వివిధ దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కనమర్లపూడి రాము, కుండా శ్రీనివాసరావు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కొండ కనకప్రసాదు, మస్తాన్, కందరబోయిన భానుప్రసాదు, గాంధీ, చాగంటి మధు, కోదాటి శ్రీనివానివాసరావు, బొలికొండ వెంకట నారాయణ, మండడి రాజేష్, బచ్చలకూరి శ్రీనివాసరావు, దేగల నర్సింహరావు, సామాల కోటేశ్వరరావు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా రంజాన్ పర్వదినోత్సవవేడుకలు



*నేలకొండపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*



రంజాన్ పర్వదినోత్సవంను పురస్కరించుకుని శనివారం నేలకొండపలి ్ల నందు మసీదు కమిటీ ఆధ్వర్యంలో ముస్లీమ్ సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్దానిక ఈద్గా వద్ద ముస్లీమ్ సోదరులు సామూహిక ప్రార్దనలు నిర్వహించారు. అనంతరం, ముస్లీమ్ సోదరులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆతర్వాత, బంధువులను, స్నేహితులను తమ ఇళ్ళకు ఆహ్వానించి సేమియా పాయసంను అందచేసారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ పెద్దలు జమాల్‌సాబ్, ఎండి వాజిద్, మస్తాన్, జాకీర్, రఫీ, బాబా, జహీర్, కరీం, అక్బర్, సత్తార్, ఖాజామియా, అబ్దుల్‌నబీ, ఎస్‌కే.సుబాన్‌మియా, ఎస్‌కే.షరీపుద్దీన్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, బోదులబండ, చెరువుమాదారం, రాజేశ్వరపురం తదితర గ్రామాలలో ముస్లీమ్ సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో ముస్లీమ్ సోదరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోలు కేంద్రంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. ధాన్యంను రైతులు తూర్పారపట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి అమ్ముకోవాలని ఆయన చెప్పారు. శనివారం రాజేశ్వరపురం గ్రామంలోని పిఏసిఎస్ నందు ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బందికి ఆయన తగిన సూచనలు చేసారు. అనంతరం, పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికి, జాయింట్ కలక్టర్ మధుసూదన్‌కు రాజేశ్వరపురం పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, స్దానిక ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్‌ల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, ఎంపిటిసి మెంబర్ జటంగి చంద్రమ్మ, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, దండ రంగయ్య, జటంగి వెంకన్న, బోనగిరి కిరణ్, దండ నర్సింహరావు, గండు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల నిరసన సభకు కాంగ్రెస్ శ్రేణులు వేలాదిగా కదలిరావాలి

*కామేపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

నిరుద్యోగుల నిరసన సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,జడ్పిటిసి,ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్ పిలుపు నిచ్చారు.టీపీసీసీ రథసారధి రేవంత్‌రెడ్డి ఈ నెల 24వ తేదీన ఖమ్మంలో పాల్గొనే నిరుద్యోగుల నిరసన కార్యక్రమం విజయవంతం కోరుతూ శనివారం కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పాత లింగాలలో నిర్వహించిన సమావేశంలో వారు ప్రసంగించారు.24న ఖమ్మం నడిబొడ్డున ఇల్లందు క్రాస్ రోడ్ నుండి సంజీవరెడ్డి భవన్ పాత బస్టాండ్ కూడలిలో బహిరంగ నిరసన దీక్షతో నిరుద్యోగ యువత కోసం కొట్లాటకు సమర శంఖం పూరించడానికి విచ్చేయుచున్న టీపీసీసీ రథసారధి రేవంత్‌రెడ్డికి మద్దతుగా కామేపల్లి మండలంలోని కాంగ్రెస్ శ్రేణులందరు వేలాదిగా కదలిరావాలని పిలుపునిచ్చారు.ప్రతీ గ్రామం నుంచి నిరుద్యోగ యువతి, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయవల్సిందిగా పిలుపునిచ్చారు.పేద నిరుద్యోగ యువతి యువకులను ఉద్యోగాలు ఇచ్చినట్టే ఇచ్చి పేపర్ లీకేజీలతో, కోర్టు కేసులతో కాలం గడుపుతూ మోసం చేస్తున్న ఈ కేసీఆర్ ప్రభుత్వాన్ని నిలదీయడానికి వస్తున్న రేవంత్‌రెడ్డికి తోడు నిలిచి పోరాటంతో భాగస్వాములు అవ్వాలని కోరారు.ఈ సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్‌బాబు, సర్పంచులు మాలోతు రామచందర్, దారావత్ బాలు, పీఏసీఎస్ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వరికోళ్ళ సైదులు, ఉప సర్పంచ్‌లు బానోతు బాబు, భూక్యా సునీత శ్రీరాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, జాజిరి రాము, కోల వెంకటేశ్వర్లు, దిండిగల శబరినాథ్, భూక్యా బాలునాయక్,బానోతు మత్రు, బట్టు నాను, గుగులోతు గోపి, ఎరుకుల రమేష్, సంద్ర వెంకటయ్య, బానోత్ బాబు, సూర నాగేశ్వరరావు, భద్రునాయక్, దస్తగిరి, రేగళ్ళ అంజయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు మాలోతు బావుసింగ్, దేవుళ్ళ నాగేశ్వరరావు, మాలోతు ప్రేమ్‌కుమార్, ఆలోతు మోహన్ పాల్గొన్నారు.

## నేడు కామేపల్లిలో అయ్యప్ప గురుస్వాములకు సన్మానం

*కామేపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

అయ్యప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో కామేపల్లిలో ఆదివారం సాయంత్రం 6గంటలకు సాయిబాబా మందిరంలో గురుస్వాముల ఆత్మీయ సమ్మేళనం,సన్మానోత్సవ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు మొంద్రు పుల్లయ్య గురుస్వామి, తాళ్ళూరి జనార్దన్ గురుస్వామి శనివారం తెలిపారు.అయ్యప్ప స్వామి మాలతోనే తమ ప్రయాణం అని అన్నారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గురుస్వాములు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమ్మేళనంను విజయవంతం చేయాలని కోరారు.

## నిరుద్యోగ నిరసస సభను విజయవంతం చేయండి

*కామేపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*



ఖమ్మం నగరంలో ఈ నెల 24న నిర్వహిస్తున్న నిరుద్యోగ నిరసన దీక్ష, ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ముక్తి సాంబశివరావు పిలుపు నిచ్చారు.క పాత లింగాలలో శనివారం మాట్లాడుతూ ఒకపక్క టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ వ్యవహారంపై చర్యలు చేపట్టకుండా తమకేమీ సంబంధం లేనట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని నేటి వరకు పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పరిష్కార మార్గం దొరుకుతుందని అన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు లావుడ్యా వినోద్, గోరింట్ల త్రినాథ్, నరాటి ప్రవీణ్, జె.దుర్గారావు, లావుడ్యా వంశీనాయక్, భూక్యా రమేష్ నాయక్, జాటోత్ గణేష్, లకావత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవం

*కామేపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*



వారి ౖస్ంట ముఖోపాధ్యాయ లెనిన్ జయంతిని పురస్కరించుకొని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ 54వ, ఆవిర్భావ దినోత్సవాన్ని కామేపల్లి మండలంలో శనివారం ఎ.్ఎస్ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామేపల్లి మండల కేంద్రం,ముచ్చర్ల గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు.పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారతదేశంలో భూమి, భుక్తి, విముక్తి కోసం నూతన ప్రజాస్వామిక విప్లవమే సరైన మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు తూము పిచ్చయ్య,కోలా అప్పారావు,ఆంగోత్ లాలు,గుగులోత్ భీంసింగ్,కోలా దర్గయ్య,సోమనబోయిన ఉపేందర్,జర్పల సామ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.తొలుత ఆవిర్భావ దినోత్సవ విశిష్టతను వివరించారు.

## పైప్ లైన్ లీకేజీ పనులు

*కామేపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో సర్పంచ్ జాయి లూసీ ఆధ్వర్యంలో పైప్ లైన్ లీకేజీ పనులను శనివారం నిర్వహించారు.వేసవి కాలం దృష్ట్యా ప్రజలందరికి త్రాగునీటిని అందించేందుకై అట్టి పనులను నిర్వహించారు.అనంతరం కరెంటు తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తీయించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తీర్థాల చిదంబరరావు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీన్ భద్రాద్రి కల్పవృక్షం ప్రారంభించిన ఏఎస్పీ పారితోష్ పంకజ్



**భద్రాచలం ప్రభాతవార్త:**
ప్రపంచ ధరిత్రి దినోత్సవం(వరల్డ్ యర్త్ డే) సందర్భంగా శనివారం గ్రీన్ భద్రాద్రి భద్రాచలం ఆధ్వర్యంలో భద్రాచలం ఎఎస్పీ పారితోష్ పంకజ్ ఐపీఎస్ చేతులమీదుగా శ్రీ ఆభయాంజనేయస్వామి పార్క్ ప్రాంగణంలో ఒక ప్లమేరియా మొక్క నాటి, అనంతరం గ్రీన్ భద్రాద్రి కల్పవృక్షం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ.. గ్రీన్ భద్రాద్రి వారు గత 12 సంవత్సరాల నుండి మొక్కలు నాటటం, వాటి సంరక్షణ చేయటం ద్వారా పర్యవరణ పరిరక్షణ ఆవశ్యకతను ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆచరణరూపంలో తెలియజేశారని, శనివారం ప్రారంభించిన గ్రీన్ భద్రాద్రి కల్పవృక్షం నన్ను ఎంతగానో ప్రభావితం చేసిందని, నా దగ్గర కూడా దుస్తులు ఉన్నాయని, వాటిని వీరికి అందజేస్తానని, ఇదే విధంగా భద్రాచలంలోని ప్రతి ఒక్క పౌరులు ఈ కల్పవృక్షం స్టాల్ నందు తమ ఇంటిలో ఉన్న ఉపయోగపడే, మనం ఉపయోగించని వస్తువులు అందించటం ద్వారా నిరుపేదలకు సేవ చేసిన వారిమైతామని, ఇటువంటి మంచి కార్యక్రమంలో నేను భాగస్వామినవ్వటం గర్వంగా ఉందని, భవిష్యత్‌లో గ్రీన్ భద్రాద్రి వారు మరిన్ని ప్రజాహితమైన కార్యక్రమాలు చేపట్టాలని కోరుకుంటూ మా వంతు సహకారం అంది స్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడుసుమిల్లి జగదీష్, తెలంగాణ సైనిక బోర్డు డైరెక్టర్ తిప్పిన సిద్దులు, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు, ప్రధాన కార్యదర్శి చారుగుళ్ళ వెంకట నాగభూషణం, కోశాధికారి శ్రీరంగం సంపత్, ఫౌండర్ బొలిశెట్టి రంగారావు, గౌరవాధ్యక్షులు జి.శివశంకర్‌రావు, పల్లింటి దేశప్ప, గోళ్ళ భూపతిరావు, భోణాల నాగ సూర్య, నారాయణ, కట్టా నాగేంద్రబాబు, భీమవరపు వెంకటరెడ్డి, గోదావరి బోర్వెల్ రంగారెడ్డి, ఉమా శంకర్ నాయుడు, కుంచాల రాజారాం, లయన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీనవాస రాజు, చల్లగుళ్ల నాగేశ్వరరావు, విష్ణుమొలకల సుబ్రహ్మణ్యం, తంగేటి కృష్ణా, వీధుల రాంబాబు, బండారు తిలక్, పిఆర్‌ఓ కడాలి నాగరాజు, తాతోలు దుర్గాచారి, టి.వి. చలం, రామరాజు, బత్తుల సాంబయ్య, భూష ణ్‌రావు, పూసం రవికుమారి, జ్యోతి ప్రియాంక, భాస్కరరావు, సతీ, బి.వి.బాబు పాల్గొన్నారు.



## రంజాన్ ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే

**భద్రాచలం ప్రభాతవార్త:**
రంజాన్ పర్వదినం సందర్భంగా స్థానిక ఏఎంసీ కాలనీ నందు ముస్లింల పవిత్ర స్థలమైన ఈద్గాలో ఏర్పాటు చేసిన ప్రార్ధనలలో భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరయ్య మాట్లాడుతూ.. ముస్లింలు ప్రజల ప్రశాంతత కోసం ఇన్ని రోజులు ఉపవాసాలతో చేసిన ప్రార్ధనలు సఫలం కావాలని, అల్లా దీవెనలతో ప్రజలకు సకల శుభాలు కలగాలని కోరుతున్నట్లు ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్, పట్టణ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ బాలాజీ, మహమ్మద్ ఇక్బాల్, సయ్యద్ అలీ, సర్వర్ పాషా, మహమ్మద్ సర్వర్, మినీ హోటల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండి.సింద, ఎస్‌కే.అజీమ్, అబ్బాస్, ఫుట్ వేర్ పాషా, ఎండీ.నవాబ్, ముస్లిముల మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో సర్ఫేస్ డ్రిల్ పెట్టవద్దు

### సింగరేణి జీఎంకు టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 22:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 నందు ప్రైవేట్ కంపెనీ వారితో ప్రవేశపెట్టబోయే సర్ఫేస్ డ్రిల్ నిర్ణయాన్ని యాజమాన్యం వెంటనే ఉసంహరించుకోవాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు శనివారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎట్టి పరిస్థితిలో సర్ఫేస్ డ్రిల్ పెట్టవద్దన్నారు. యాజమాన్యం అత్యాధునిక సర్ఫేస్ డ్రిల్ మిషన్ కొనుగోలు చేసి సింగరేణి కార్మికులచే డ్రిల్ పనులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, బ్రాంచి నాయకులు డి.వీరభద్రయ్య, వర్మ, సీహెచ్‌వీ రెడ్డి, నాగెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి సేవా దృక్పదాన్ని చాటుకున్న జీఎస్ఆర్ ట్రస్టు

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం పరిసర ప్రాంతంలో ఘనంగా రంజాన్ వేడుకలు ఈద్గా వద్దకు విచ్చేసి ప్రార్ధనలు చేసిన ముస్లీం సోదరులకు మరోసారి సేవా దృక్పదాన్ని జీఎస్ఆర్ ట్రస్టు చాటుకుంది. జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, పరిసర ప్రాంతాల్లో ఈద్గాల వద్ద జరిగిన రంజాన్ ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్న ముస్లీం సోదరులకు మజ్జిగ, చల్లటి తాగునీటిని అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



## బ్రిలియంట్ విద్యార్థులకు ఎల్ఐసీ వారి ప్రతిభ పురస్కారాలు

**సారపాక ప్రభాతవార్త:**
సారపాకలోని బ్రిలియంట్ స్కూల్‌కు చెందిన విద్యార్థులకు వరంగల్ డివిజన్ (ఎల్ఐసీ) జీవిత బీమా సంస్థ ఈ విద్యా సంవత్సరం చదువులో ప్రతిభను కరబరిచిన హై స్కూల్ విద్యార్థులు ఎం.సాత్వీక, టి.రోహిత్‌రెడ్డి, టి.భవ్యశ్రీ, కె.నవనీత్‌కుమార్, సిహెచ్.దుర్గభవానిలకు జీవిత భీమ సంస్థల డివిజనల్ మేనేజర్ విశ్వేశ్వ రరావు ప్రతిభ పురస్కార అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ విశ్వేశ్వర రావు మాట్లాడుతూ.. విద్యార్థులు తాము అనుకు న్న స్థాయిని చేరుకోవడంలో ఎల్ఐసీ సంస్థ విద్యార్థులకు తోడుగా ఉంటుందని, విద్యార్థులు మంచి లక్ష్మాలు పెట్టుకొని క్రమశిక్షణతో తాము అనుకున్న స్థాయికి చేరుకోవాలని, అందుకు తమ సంస్థ స్కాలర్షిప్లు ఇవ్వడంలో కూడా ముందు ఉంటుందని తెలియజేశారు. అనంతరం బ్రిలి యంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎస్ఆర్ మాట్లాడుతూ.. మండలంలో బ్రిలియంట్ విద్యాసంస్థ ఉత్తమ పాఠశాలగా ఎంపిక అవడం ఎంతో సంతోషంగా ఉందని బిఎస్ఆర్ అన్నారు. మున్ముందు కూడా కష్టపడి పనిచేసి మా స్కూల్ ప్రతిభను ఇంకా ముందుకు తీసుకువెళ్లడానికి మేము కృషి చేస్తాం అన్నారు. జీవిత భీమా సం స్థ వారు విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం మరెందరో విద్యార్థులకు మాం గ్దర్శకంగా ఉంది అని, అందుకు బ్రిలియంట్ విద్యాసంస్థల తరపున బిఎస్ఆర్ జీవిత భీమా సం స్థల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-ముస్లీం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట**

**-మణుగూరు రంజాన్ వేడుకల్లో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 22:**
అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని, ముస్లీం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర పెద్ద పీటవేస్తుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలోని సీఎస్‌పీ వద్ద, మణుగూరు ఏరియా బొంబే కాలనీ ఈద్గాల వద్ద రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. తొలుత ఆయా ఈద్గాల వద్ద ముస్లీం సోదరులతో కలిసి ప్రార్ధనలు నిర్వహించి ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లీం ప్రజానీకానికి సీఎం కేసీఆర్ అండగా ఉంటున్నారని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. రంజాన్ ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని దైవ ప్రార్ధనలు, ఉపవాస దీక్షలు జీవన శైలిని మార్చుతున్నాయని అన్నారు. అందరికి అల్లా దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ మణుగూరు మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, ముస్లీం మైనార్టీ నాయకులు ముస్తాఫా, యూసఫ్, అబ్దుల్ రవూఫ్, రహీమ్, బాబ్ జానీ, అబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో సిట్ జిమ్ స్టైల్ జిమ్ క్రీడాకారుడు వంశీకి స్ట్రాంగ్ మెన్‌గా గుర్తింపు



**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:**
హైదరాబాద్ మహానగరంలోని శంషాబాద్‌లో జరిగినటువంటి రాష్ట్రాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన క్రీడాకారుడు మోడెఎం వంశీకి బెంచ్ ప్రెస్‌లో 135 కేజీలు డేట్ లిఫ్ట్‌లో 25 కేజీలు, స్క్వాట్‌లో 265 కేజీలు చేసి మొత్తం టోటల్‌గా 635 కేజీల బరువు ఎత్తి స్ట్రాంగ్ మెన్‌గా గుర్తించబడడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి.మల్లేష్ తెలిపారు. ఈ మోడల్ వంశీని భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి.రామిరెడ్డి, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, క్రీడా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు టి.వసంతరావు, బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ట్రెజరర్ భోగాల వీరారెడ్డి, సిరి స్టేజియం క్రీడాకారులు, విద్యార్థులు అభినందించారు.